# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 275 | మంగళవారం 30-09-2025 | పేజీలు : 12 | వెల-3




# ప్రతి చెరువూ నిండాలి

రాష్ట్రం కరువు రహితం కావాలి

కలెక్టర్లకు సీఎం ఆదేశం

ఈ ఏడాది జలాశయాలన్నీ కళకళ

చెరువులన్నిటినీ అనుసంధానించాలి: సీఎం

2లో



# సినిమా దొంగలు దొరికారు!

అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ఐదుగురి అరెస్ట్

5ఏళ్లలో 500 చిత్రాల పైరసీ

సినీ పరిశ్రమకు రూ.22,400 కోట్ల నష్టం

2024లోనే టాలీవుడ్‌కు రూ.3700 కోట్ల నష్టం

సినీ ప్రముఖులతో సీపీ సీవీ ఆనంద్ సమీక్ష

2లో

## మిథున్‌రెడ్డికి బెయిల్



పలు షరతులతో మంజూరు చేసిన కోర్టు

రాజమండ్రి జైలు నుంచి విడుదల

జైలు వద్ద పోలీసులతో వైసీపీ నేతల వాగ్వాదం

మిథున్‌రెడ్డికి బెయిల్.. విడుదల

2లో



# షాక్‌లకు చెక్

ట్రూఅప్‌ల నుంచి ట్రూడౌన్‌లోకి రాష్ట్రం

యూనిట్‌కు 13 పైసలు ఊరట..

వినియోగదారులకు 923 కోట్లు వాపస్

వ్యవస్థల సమర్థ నిర్వహణ ఫలితమిది

వైసీపీ హయాంలో అడ్డగోలు కొనుగోళ్లు

అవినీతికి అడ్డాగా విద్యుత్ రంగం

ఫలితంగా తొమ్మిది సార్లు చార్జీల పెంపు

ట్రూఅప్, ఇంధన సర్దుబాటు చార్జీల పేరిట

వినియోగదారులపై రూ.32 వేల కోట్ల భారం

విద్యుత్తు సంస్థలూ అప్పులఊబిలోనే..

నాడు ట్రూడౌన్‌ను పంచుకున్న డిస్కమ్‌లు

నేడు ప్రజలకు తిరిగిచ్చేయాలని నిర్ణయం

ఈఆర్‌సీ చరిత్రలోనే ఇది తొలిసారి

జీర్ణించుకోలేక పోతున్న వైసీపీ

2లో

## "లోకేశ్ అన్నా.. ఇది నీకోసమే"



ఆసియా కప్ విజేత భారత్

ఫైనల్లో పాకిస్థాన్ పై అద్భుత విజయం

భారత్ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ

నారా లోకేశ్ కు తన క్యాప్ ను కానుకగా ఇచ్చిన తెలుగు క్రికెటర్

తమ్ముడూ నీ చేతుల మీదుగా అందుకునేందుకు ఎదురుచూస్తుంటానన్న లోకేశ్

2లో

## తీరొక్క పూలతో ఘనమైన పండుగ

ప్రజా ప్రభుత్వంలో ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం

రాష్ట్ర మహిళలందరికీ సీఎం.. సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

2లో





## జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ...

ఇంటింటికీ జీఎస్టీ 2.0 ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ కార్యాచరణ

అక్టోబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కార్యక్రమాలతో ప్రచారం- 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో అవగాహన సదస్సులు

కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో



## నేడు ఢిల్లీకి చంద్రబాబు

పెట్టుబడుల సదస్సుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరనున్న సీఎం

అమిత్‌షా, నిర్మలతోనూ భేటీ

2లో



## కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

విజయవాడ దుర్గమ్మను సతీసమేతంగా దర్శించుకున్న సీఎం చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

సీఎంకు స్వాగతం పలికిన మంత్రులు ఆనం, కొల్లు రవీంద్ర

పసుపు, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు

ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు

2లో



# జీఎస్టీ 2.0 ఫలాలు ఇంటింటికీ.

సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర?యించారు. ప్రజల్లోకి వెళ్లి, వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

**థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం** అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట కార్యక్రమాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు** జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర?యించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర?యించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు**

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర?యించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాద్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# సినిమా దొంగలు దొరికారు!

డిజిటల్ మీడియాను హ్యాక్ చేసి.. థియేటర్లలో రికార్డ్ చేసి.. పైరేటెడ్ సినిమాలను వివిధ వెబ్‌సైట్ల ద్వారా పంపిణీ చేసి చిత్రపరిశ్రమకు రూ.వేల కోట్ల నష్టాన్ని కలిగిస్తున్న అతిపెద్ద అంతర్రాష్ట్ర ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలోని.. బిహార్, తమిళనాడు, ఏపీ రాష్ట్రాలకు చెందిన ఐదుగురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు. వారి వద్ద నుంచి సీపీయూ, ట్యాబ్స్, హార్డ్ డిస్కులు, స్మార్ట్‌ఫోన్లు, వెబ్‌కామ్, మెమొరీ కార్డులు, మొబైల్స్, ల్యాప్‌టాపలు, డాంగెల్స్, పెన్‌డ్రైవ్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. బిహార్‌కు చెందిన అశ్వనికుమార్, అర్సలాన్ అహ్మద్, తమిళనాడుకు చెందిన సిరిల్ ఇన్ఫంట్‌రాజ్, సుధాకరణ్, ఏపీలోని అమలాపురానికి చెందిన కిరణ్‌కుమార్ ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో కిరణ్‌కుమార్ తెలుగు సినిమాలను సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి పంపేవాడని.. హిట్, సింగిల్, కుబేర, హరిహర వీరమల్లు వంటి సినిమాలను వీరు పైరసీ చేశారని సీపీ తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే 100 సినిమాల దాకా రికార్డ్ చేసినట్టు చెప్పారు. అత్తాపూర్‌లోని మంత్ర మాల్, సినీపోలీస్ థియేటర్లలో ఎక్కువగా పైరసీ చేసేవారని తెలిపారు. 2020 నుంచి వీరు దేశవాప్తంగా వివిధ భాషలకు చెందిన సుమారు 500 చిత్రాలను పైరసీ చేసి, లక్ష డాలర్ల వరకు (రూ.90లక్షలు) సంపాదించారని పేర్కొన్నారు. వీరి వల్ల దేశంలోని వివిధ చిత్రపరిశ్రమలకు రూ.22,400 కోట్లు.. ఒక్క టాలీవుడ్‌కే 2024లో రూ.3,700 కోట్లు నష్టం వాటిల్లినట్లు తేలిందని వెల్లడించారు. ఈ ఐదుగురు నిందితులకూ సహకరించిన మరో ఐదుగురికి నోటీసులు జారీ చేశామన్నారు.

**టీఎఫ్‌సీసీ ఫిర్యాదుతో..**

ఈ ఏడాది మే-9న విడుదలైన 'సింగిల్' సినిమా పైరసీకి గురైందంటూ.. జూన్ 5న తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతిని?ధి యర్ర యునీంద్రబాబు సిటీ సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి ఈ ముఠా గుట్టు రట్టు చేశారు. ముఠా సభ్యులు తమ జేబులో, పాప్‌కార్న్ డబ్బాల్లో అత్యాధునిక సెల్‌ఫోన్లను పెట్టి సినిమాలను రికార్డ్ చేసినట్టు దర్యాప్తులో గుర్తించారు. సాధారణంగా వీడియో తీసేటప్పుడు సెల్‌ఫోన్ స్క్రీన్ ఆన్‌లో ఉంటుంది. అలా ఉండకుండా ప్రత్యేక యాప్ వాడేవారని పోలీసులు తెలిపారు. అలా రికార్డు చేసిన పైరసీ సినిమాల్లో బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల వాణిజ్య ప్రకటనలు ఉంచి వెబ్‌సైట్లు, టెలిగ్రామ్ చానళ్లలో పెట్టేవారు. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు నెదర్లాండ్స్, ఫ్రాన్స్ దేశాల ఐపీ అడ్రస్‌లతో కూడిన సర్వర్లను ఇందుకు వాడేవారు. వాటిని సిరిల్ కొనుగోలు చేసినట్టు పోలీసులు గుర్తించారు. ఇక.. ముఠాలోని కీలకసభ్యుడు.. బిహార్‌కు చెందిన అశ్వనీకుమార్ హ్యాకింగ్ నిపుణుడు. అతడు నేరుగా స్టూడియోల్లోని సర్వర్లను హ్యాక్ చేసి హెచ్‌డీ కాపీలు డౌన్‌లోడ్ చేసేవాడు. అంతేకాదు.. అతడు పలు ప్రభుత్వ శాఖల వెబ్‌సైట్లను హ్యాక్ చేసి, ఉద్యోగుల వివరాలను చూసినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందని సీపీ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌ను కూడా అతడు హ్యాక్ చేసినట్లు గుర్తించామన్నారు. పట్నాలోని అతడి ఇంటికి తమ టీమ్ వెళ్లినప్పుడు.. అతడి ఇంటిచుట్టూ 22 సీసీ కెమెరాలున్నాయని.. పోలీసులను చూడగానే అతడు తన మొబైల్‌లో డేటాను డిలీట్ చేశాడని.. హార్డ్‌డిస్క్‌లో డేటా మాత్రం డిలీట్ చేయలేకపోయాడని.. హిట్-3 సహా ఇటీవల విడుదలైన పలు తెలుగు చిత్రాలు అందులో దొరికాయని చెప్పారు. ఈ పైరేటెడ్ కాపీల్లో వాణిజ్య ప్రకటనలు ఇచ్చిన బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నిర్వాహకుల నుంచి ఈ ముఠా నెలకు రూ.9 లక్షలు చొప్పున క్రిప్టో కరెన్సీ రూపంలో తీసుకున్నట్టు తెలిపారు.

**సినీ ప్రముఖుల కృతజ్ఞతలు..** అంతర్రాష్ట్ర పైరసీ ముఠాను పట్టుకున్న నేపథ్యంలో.. సీపీ సీవీ ఆనంద్ సోమవారం సినీ పెద్దలతో సమీక్ష నిర్వహించారు. పైరసీ ముఠా దందా గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, నాని, రామ్, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, నిర్మాత సురేశ్ బాబు తదితరులు హాజరయ్యారు. చిత్రపరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగిస్తున్న పైరసీ ముఠాను పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

# షాక్‌లకు చెక్

వైసీపీ ఐదేళ్ల పాలనలో విద్యుత్తు వినియోగదారులపై మోపిన భారం అక్షరాలా రూ.32,166 కోట్లు. ట్రూఅప్ చార్జీలు.. ఇంధన సర్దుబాటు చార్జీలు((ఎఫ్‌పీపీసీఏ)...పేరు ఏదైనా లక్ష్యం ప్రజల నడ్డి విరవడమే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల కాలంలోనే విద్యుత్తు చార్జీల బాదుడు నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించింది. ఈ లబ్ధి విలువ రూ.923.55 కోట్లు. ఇది ఎలా సాధ్యమైంది..? విద్యుత్తు చార్జీల పెంపు మాట వినడమే తప్ప తగ్గుదల అనే పదాన్ని ఊహించని వినియోగదారులకు ఊరట కలిగించేలా యూనిట్‌కు 13 పైసలు తగ్గుదల ఎలా సాధించగలిగారు..? వ్యవస్థలను సమర్థవంతంగా నడపగలిగితే ఏదైనా సాధ్యమేనన్నది పై ప్రశ్నలకు సమాధానం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్తు చార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ దిశగా చర్యలు చేపట్టారు. వైసీపీ హయాంలో కుదేలైన విద్యుత్తు వ్యవస్థలను చక్కదిద్దడంపై దృష్టి సారించారు. 2019కి ముందు రెన్యువబుల్ ఎనర్జీలో ఏపీ అగ్రస్థానంలో ఉండేది. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది.

**నాడు బాదుడే బాదుడు..** వైసీపీ ఐదేళ్ల కాలంలో విద్యుత్తు రంగాన్ని అవినీతికి కేంద్రంగా మార్చేసింది. ప్రజల ప్రయోజనాల కన్నా నేతలు, కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే పెద్దపీట వేశారు. ఫలితంగా 9 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, 2019-20 నుంచి 2023-24 వరకు రూ.16,699 కోట్ల మేర విద్యుత్తు చార్జీలను పెంచి, ప్రజలపై భారం మోపారు. ఇంధన సర్దుబాటు చార్జీల (ఎఫ్‌పీపీసీఏ) పేరుతో 2023-24 వరకు మరో రూ.5,886 కోట్లు బాదారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ట్రూఅప్ చార్జీల పేరుతో బాదుడు మొదలుపెట్టారు. దీని ద్వారా విద్యుత్తు వినియోగదారులపై రూ.3,977 కోట్ల విద్యుత్తు భారం మోపారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో విద్యుత్తు చార్జీలను పెంచి మరో రూ.5,604 కోట్లు వసూలు చేశారు.మొత్తం మీద 2019 నుంచి 2024 వరకు వైసీపీ హయాంలో విద్యుత్తు వినియోగదారులపై మోపిన భారం రూ.32,166 కోట్లు. వైసీపీ తీసుకొచ్చిన ట్రూఅప్ పాపం కూటమి ప్రభుత్వాన్ని వెంటాడుతూ వచ్చింది. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు వసూలు చేసుకోవాల్సిన ట్రూఅప్ చార్జీల ప్రతిపాదనలను వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే విద్యుత్తు నియంత్రణ మండలికి సమర్పించడం, ప్రొవిజనల్ ఆర్డర్ పేరుతో దానికి మండలి ఆమోదం తెలపడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ట్రూఅప్ పేరుతో బాదుడు కొనసాగుతూనే ఉంది. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో తొలిసారి ట్రూడౌన్ పేరుతో ఊరట కలిగించే చర్యలు చేపట్టారు. నిజానికి, జగన్ హయాంలోను ట్రూడౌన్ వెసులుబాటు కలిగింది. అయితే, ఆ ఫలాలను ప్రజలకు అందించలేదు. డిస్కమ్‌లే తమలో తాము పంచేసుకున్నాయి. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం ట్రూడౌన్ ప్రయోజనాలను ప్రజలకు ఇవ్వాలని నిర?యించింది. తమకు కలిగిన లబ్ధిని డిస్కమ్‌లు తిరిగి ప్రజలకు ఇచ్చేయడం 1999లో విద్యుత్తు నియంత్రణ మండలి ఏర్పడిన తర్వాత ఇదే తొలిసారి!

**నాడు నిలువెత్తు నిర్లక్ష్యం** వీటీపీఎస్ స్టేజ్-5 యూనిట్ -8(800 మెగావాట్లు) ప్రారంభించడంలో ఆలస్యం వల్ల రూ.2,029 కోట్ల అదనపు వడ్డీ ఖర్చు(ఇంటరెస్ట్ డ్యూరింగ్ కన్‌స్ట్రక్షన్ ఇన్ ప్రాజెక్ట్ ఫైనాన్స్ - ఐడీసీ) భరించాల్సి వచ్చింది. ఉత్పత్తి లేకపోవడం వల్ల స్వల్పకాలిక కొనుగోళ్లు చేయడం వల్ల 4,895 కోట్ల అదనపు భారం పడింది. ఎస్‌డీఎస్‌టీపీఎస్ (కృష?పట్నం) స్టేజ్-2 యూనిట్-3 (800 మెగావాట్లు) ప్రారంభంలో ఆలస్యం వల్ల రూ.2,035 కోట్ల అదనపు వడ్డీ ఖర్చు (ఐడీసీ) భరించాల్సి రావడంతోపాటు స్వల్పకాలిక కొనుగోళ్ల వల్ల రూ.3,860 కోట్ల అదనపు భారం పడింది. పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు ప్రారంభంలో ఆలస్యం వల్ల, ఆర్బిట్రేషన్ కారణంగా రూ.1,500 కోట్ల వరకు నష్ట పోవాల్సి వచ్చింది. సివిల్ పనుల జాప్యంతో ధరల వత్యాసం కారణంగా సుమారు రూ.350 కోట్లు అదనపు భారం పడింది. జూన్ 2024 వరకు స్వల్పకాలిక కొనుగోళ్ల వల్ల రూ.1,155 కోట్ల అదనపు భారాన్ని విద్యుత్తు సంస్థలు మోయాల్సి వచ్చింది. స్వల్పకాలిక విద్యుత్తు కొనుగోళ్లు 2019-20 ఆర్థిక సంవత్సరంలో 3,373 మిలియన్ యూనిట్లు ఉండగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 11,655 మిలియన్ యూనిట్లకు పెరిగిపోయాయి. ఫలితంగా రూ.12,250 కోట్ల అదనపు భారం పడింది. గత ఐదేళ్లలో విద్యుత్తు సంస్థలు సుమారు రూ.1.25 లక్షల కోట్లు నష్టపోయాయని విద్యుత్ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**నేడు దిద్దుబాటు చర్యలు...** వ్యవసాయానికి ఉదయం పూట ఉచిత విద్యుత్తును అందించేందుకు పీఎం కుసుమ్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంది. పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు రూఫ్‌టాప్ సోలార్ ఉచితంగా ఏర్పాటుతో విద్యుత్తు భారాన్ని తగ్గించుకునే చర్యలు చేపడుతున్నారు. 1500 మెగావాట్లు, 3వేల మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టమ్(బీఈఎసఎస)ను ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

## పంచాయతీ కార్యదర్శులకు రూ.104 కోట్ల బకాయిల విడుదల

రాష్ట్రంలోని పంచాయతీ కార్యదర్శులకు రావాల్సిన రూ.104కోట్ల పెండింగ్ బకాయిలను రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క తెలిపారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య చర్యలు, నీటి సరఫరా మోటార్ల మరమ్మతులకు, ఇతర పనులకు సొంతంగా ఖర్చు చేసినట్లు పంచాయతీ కార్యదర్శులు ఇటీవలే మంత్రి సీతక్క దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేసిందని మంత్రి పేర్కొన్నారు. రూ.104కోట్ల విడుదలతో పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యాయని సీతక్క తెలిపారు.



**ఈరోజు 300 కోట్లయినా విడుదల చేస్తాం**

ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల్లో మంగళవారం రూ.300 కోట్ల యినా విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల సంఘం ప్రతినిధులు భట్టిని కలిశారు. దీనిపై స్పందించిన ఆయన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయిస్తామని చెప్పారు. అంతకుముందు సంఘం ప్రతినిధులు మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాను కలిశారు.

# నేడు ఢిల్లీకి చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్తున్నారు. మంగళవారం ఉద యం 10 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి.. అక్కడ భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) సదస్సులో పాల్గొంటారు. విశాఖలో నవంబరు 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తారు. ఈ సదస్సుకు దేశవిదేశాల్లోని పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ప్రభుత్వం రోడ్‌షోలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిం దే. ఈ క్రమంలో ఢిల్లీలో మంగళవారం సాయంత్రం 4.45 గంటలకు జరిగే సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమిట్ కర్టెన్‌రైజర్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. తన పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ ఆయన సమావేశమవుతారు. రాత్రికి అక్కడే బస చేసి బుధవారం(అక్టోబరు 1న) నేరుగా విశాఖపట్నం చేరుకుంటారు. అదే రోజు విజయనగరం జిల్లా

## కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంప్రదాయ వస్త్రధారణలో, సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం నేరుగా అమ్మవారి గర్భగుడికి వెళ్లి దర్శనం చేసుకున్నారు. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలతో పాటు పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గాజులను కూడా ఆయన అమ్మవారికి అర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులకు శాస్త్రోక్తంగా వేదాశీర్వచనం పలికారు. దర్శనానంతరం వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో ఇంద్రకీలాద్రిపై కోలాహలం నెలకొంది. లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగం గా 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొంటారు.

# ప్రతి చెరువూ నిండాలి

రాష్ట్రంలో ప్రతి చెరువూ నిండాలని.. ఏపీ కరువు రహితం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిలషించారు. వరదలపై సోమవారం ఉండవల్లి నివాసం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు మరో ఆరు నెలలు మాత్రమే కురుస్తాయని కలెక్టర్లకు వివరించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం రిజర్వాయర్లన్నీ జలకళ సంతరించుకున్నాయని చెప్పారు. వర్షాలు కురుస్తున్నప్పుడే చెరువులు, రిజర్వాయర్లను గరిష‘స్థాయిలో నింపాలని జల వనరుల శాఖను, కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లోని చెరువులన్నింటినీ అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రమంతా భూగర్భజలాల మట్టాలు పెరగాలని.. కరువనేదే లేకుండా చేయాలని తెలిపారు. రాయలసీమ చెరువుల్లో ఇంకా 9 టీఎంసీల నీటిని నింపాల్సి ఉందన్నారు. రోజూ కృష?, గోదావరి జలాలు లక్షల క్యూసెక్కుల్లో సముద్రంలో కలసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కేవలం 200 టీఎంసీల కోసం పోరాడాల్సి వస్తోందంటూ పరోక్షంగా పోలవరం-బనకచర్ల పథకానికి తెలంగాణ అడ్డు చెప్పడాన్ని ప్రస్తావించారు. నీటి భద్రత పెంచడానికి గతంలో అన్నా హజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో కలసి భూగర్భజేలాలు పెంచేందుకు చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 907 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాయలసీమలో ఇంకా 17 శాతం మేర మేజర్ రిజర్వాయర్లు, 22 శాతం మీడియం రిజర్వాయర్లను నింపాల్సి ఉందన్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మిథున్‌రెడ్డికి బెయిల్

మద్యం కుంభకోణంలో ఏ4 నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. దీనికి సంబంధించిన తీర్పును న్యాయాధికారి పి.భాస్కరరావు వెలువరించారు. రూ.2 లక్షల పూచీకత్తును సమర్పించాలని, సోమవారం, శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు సిట్ ఎదుట హాజరుకావాలని, అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, కేసు గురించి బయట మాట్లాడొద్దని, ల్యాండ్‌లైన్, ఆధార్‌కార్డు, మొబైల్ నంబరు కోర్టులో ఇవ్వాలని షరతులు విధించింది. జూలై 19న సిట్ అధికారులు మి?థున్‌రెడ్డిని అరెస్టు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 71 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్‌పై కోర్టు తీర్పు అనంతరం సోమవారం సాయంత్రం 5.55 గంటల సమయంలో జైలు నుంచి మిథున్‌రెడ్డి విడుదలయ్యారు.

**జైలు వద్ద వైసీపీ శ్రేణుల హల్‌చల్** మిథున్‌రెడ్డి విడుదల సందర్భంగా జైలు బయట గుమిగూడిన వైసీపీ నాయకులు హల్‌చల్ చేశారు. వారిని నిలువరించడం పోలీసులకు తలకుమించిన భారమైంది. ఒక దశలో వైసీపీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. జైలు నుంచి బయటకు వచ్చాక, అక్కడ ఉన్న శ్రేణులకు మిథున్‌రెడ్డి అభివాదం చేసుకుంటూ కారెక్కారు. ఎయిర్‌పోర్టుకు వెళ్లే సీటీఆర్ఐ రోడ్డులో వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున గుమిగూడారు. సుమారు 50 కార్లు, 200పైగా బైక్‌లతో ర్యాలీ చేశారు. దీంతో ట్రాఫిక్ జామ్ అవడంతో ప్రభుత్వాస్పత్రికి వెళుతున్న అంబులెన్స్‌లు ఇబ్బంది పడ్డాయి. వైసీపీ హయాంలో ఓ కేసులో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ప్రస్తుత ఎమ్మెల్యే వాసు బెయిల్‌పై విడుదల అయినప్పుడు పోలీసులు టీడీపీ శ్రేణులను తీవ్రంగా నియంత్రించారు. ర్యాలీకి అనుమతి లేదంటూ అప్పారావు, వాసులకు అప్పటి డీఎస్పీ నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు మిథున్‌రెడ్డి ర్యాలీకి అనుమతి ఉందా? అని జనం ప్రశ్నిస్తున్నారు.

# "లోకేశ్ అన్నా... ఇది నీకోసమే"

దుబాయ్ లో గతరాత్రి జరిగిన ఆసియా కప్-2025 ఫైనల్లో టీమిండియా అదుతే విజయం సాధించడం తెలిసిందే. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను ఓడించి 9వ సారి కప్ కైవసం చేసుకోవడంలో తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ ప్రధాన పాత్ర పోషించాడు. టాప్-3 బ్యాటర్లు పెవిలియన్ చేరిన క్రమంలో ఎంతో నిబ్బరంగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. వర్మ 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. కాగా, మ్యాచ్ అనంతరం ఆసక్తికర దృశ్యం ఆవిష్కృతమైంది. తన క్యాప్ ను తిలక్ వర్మ ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కు కానుకగా ఇచ్చాడు. లోకేశ్ అన్నా ఇది నీకోసమే... ప్రేమతో ఇస్తున్నాను అంటూ ఆ క్యాప్ పై రాసి సైన్ చేశాడు. ఈ మేరకు వీడియో పంపించాడు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించాడు. తిలక్ వర్మ అభిమానం తనను ముగ్ధుడ్ని చేసిందని పేర్కొన్నాడు. "తమ్ముడూ... నీ ప్రేమ పట్ల ఎంతో సంతోషిస్తున్నాను... నువ్వు భారత్ తిరిగిరాగానే ఆ క్యాప్ ను నీ చేతుల మీదుగా అందుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటాను... నువ్వు ఛాంపియన్" అంటూ ట్వీట్ చేశారు.

# తీరొక్క పూలతో ఘనమైన పండుగ

సద్దుల బతుకమ్మ సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని.. పూలను పూజించే గొప్ప సంస్కృతికి ఈ పండుగ నెలవని తెలిపారు. తీరొక్క పూలతో తయారుచేసిన ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలందరూ ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యమిస్తున్నామని, చెరువులు, కుంటలను పదిలంగా కాపాడి భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందిస్తున్నామన్నారు. అందుకే అంబర్‌పేటలో బతుకమ్మ కుంటను పునరుద్ధరించామన్న విషయాన్ని గుర్తుచేశారు.



# ట్రాఫిక్ నిబంధనలపై ఆటో, మోటార్‌సైకిల్ డ్రైవర్లకు కౌన్సిలింగ్





## స్పెషల్ చెకింగ్‌లో కీలక సూచనలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ట్రాఫిక్ నిబంధనల పాటించడం, పూర్తి స్థాయి వాహన రికార్డులు కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతపై ట్రాఫిక్ పోలీసులు ఈ రోజు విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు లో నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీలో ఆటో డ్రైవర్లు మరియు మోటార్‌సైకిల్ నడుపుతున్న వారికి ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా , రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ సి.ఐ. %ళి%ట్రాఫిక్ సి.ఐ మన్సరుద్దీన్ తమ సిబ్బందితో కలిసి ఈ తనిఖీలో పాల్గొన్నారు. రికార్డులు లేని వాహనాలను తనిఖీ చేయడంతో పాటు, డ్రైవర్లు మరియు వాహనదారులకు భద్రతకు సంబంధించిన సూచనలు కూడా చేశారు.

**కౌన్సిలింగ్‌లో ముఖ్యాంశాలు:** బీమా తప్పనిసరి: రోడ్డు ప్రమాదాల సమయంలో నష్టాన్ని తగ్గించడానికి మరియు చట్టపరమైన చిక్కులను నివారించడానికి ప్రతి వాహనానికి చెల్లుబాటు అయ్యే బీమా పత్రం తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. పత్రాల సరిచూపు: డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను వెంట ఉంచుకోవడం లేదా డిజిటల్ ఫార్మాట్‌లో కలిగి ఉండటం యొక్క ఆవశ్యకతను వివరించారు.రికార్డుల నిర్వహణ: అన్ని వాహన రికార్డులను సక్రమంగా నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూసుకోవాలని హితబోధ చేశారు ఈ సందరరేగా, ట్రాఫిక్ సి.ఐ. మాట్లాడుతూ, "రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. వాహనదారులు నిబంధనలు పాటించడం వలన వారి భద్రతతో పాటు రోడ్డుపై ఇతరుల భద్రత కూడా పెరుగుతుంది," అని అన్నారు.

ఈ స్పెషల్ డ్రైవ్ వల్ల రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులలో మరింత అవగాహన పెరిగిందని ట్రాఫిక్ విభాగం తెలియజేసింది. ఇలాంటి తనిఖీలు, కౌన్సిలింగ్ కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# పై విజయంతో పహాల్గామ్ ఉగ్ర దాడికి భారత్ మరో సారి ప్రతీకారం తీర్చుకుంది...ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్ పై విజయం సాధించి పహాల్గామ్ ఉగ్ర దాడి కి భారత్ మరోసారి ప్రతీకారం తీర్చుకుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...క్రికెట్ మ్యాచ్ లో పాక్ పై విజయం సాధించి ఆసియా కప్ ను కైవసం చేసుకున్న టీం ఇండియాకి ఆయన ఒక ప్రకటన ద్వారా అభినందనలు తెలిపారు...దాయాదీ దేశం పై భారత్ అదుతే విజయం సాధించిందన్నారు... చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ అదుతేంగా బ్యాటింగ్ చేసి చారిత్రాత్మిక విజయం లో కీలక పాత్ర పోషించారని తెలిపారు...

# దుర్గమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దుర్గా మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు... కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహానికి ఎంపీ తన కుటుంబ సభ్యులతో కలిసి హారతిచ్చి, కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు... ఈ సందర్భంగా ఆయన దుర్గా మాత దీవెనలతో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు..

### సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి..

### ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి



**మహానంది, పల్లె వెలుగు** మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మహానంది ఎస్ఐ ఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది మండలం బోయలకుంట్ల మెట్టలోని గాజులపల్లె- నంద్యాల జాతీయ రహదారిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. సరైన ధృవపత్రాలు, హెల్మెట్, లైసెన్స్ లేని పలువురికి జరిమానాలు విధించారు. ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు, జైలు శిక్ష పడుతుందన్నారు. వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని,ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జీఎస్టీ పన్నుల తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. పన్ను తగ్గింపు ప్రయోజనాన్ని ప్రజలు పూర్తిగా పొందేలా చూడాలని ఆమె స్పష్టం చేశారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గింపు వల్ల ఒక్కో కుటుంబానికి నెలకు దాదాపు రూ.1000 వరకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు.

**పాత ధరలకు అమ్మితే చర్యలు** పన్నుల తగ్గింపు జరిగినప్పటికీ, దుకాణాల్లో పాత ఎమ్మార్పీ ధరలకే నిత్యావసర వస్తువులను అమ్ముతున్నారని వస్తున్న వార్తలపై కలెక్టర్ అప్రమత్తమయ్యారు. ఇలా జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అవగాహన కార్యక్రమాల నిర్వహణ** పన్నుల తగ్గింపుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు డీఆర్డీఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీలు, ప్రదర్శనలు, వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు వంటివి విస్తృతంగా చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కేతవరం శుభకార్యానికి కాటసాని: వైసీపీ నేత ఇంట్లో బారసాలకు జిల్లా అధ్యక్షుడి ఆశీస్సులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఈరోజు ఓర్వకల్లు మండలం, కేతవరం గ్రామంలో జరిగిన నామకరణం మరియు బారసాల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకుని కుమారుడి బారసాల వేడుకకు పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన కాటసాని, ఆ చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు తమ గ్రామంలోని కార్యకర్త ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరుకావడం పట్ల స్థానిక శ్రేణులు సంతోషం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో కేతవరం గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు సహా పలువురు పాల్గొన్నారు.

# లింగాపురం రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేసిన కలెక్టర్



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 29 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం రోడ్డు మరమ్మతులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా నిధులను మంజూరు చేశారు. సంత జుటూరు మార్గమధ్యంలో ఉన్న ఈ 2.8 కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డుకు మరమ్మతులు చేసేందుకు గాను జిల్లా కలెక్టర్ తన ప్రత్యేక గ్రాంటు నుండి 14.5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గత 7 సంవత్సరాల కాలం నుండి ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకో కపోవడంతో లింగాపురం గ్రామ ప్రజలు పడుతున్న బాధలు వర?నాతీతం. వర్షం పడితే చాలు ఈ రోడ్డు తటాకాలను తలపిస్తూ ఉంటుంది. గతంలో ఈ రోడ్డు గురించి ప్రజలు ఎన్ని మార్లు అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ప్రయోజనం శూన్యం. పి ఫోర్ లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ళ కుంట చెంచుగూడెం ను దత్తతకు తీసుకున్నారు. నెమళ్ళకుంట గూడెంకు చేరుకోవాలంటే లింగాపురం రోడ్డు మీదుగానే కలెక్టర్ వెళ్లాల్సి ఉంది. గూడెం దత్తత తీసుకున్న తర్వాత మొదట్లో నే ఈ రోడ్డు దుస్థితిని కలెక్టర్ గుర్తించారు. మొదట్లో కలెక్టర్ నెమల్ల కుంట గూడెంకు చేరుకునే సందరరేలో శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి సమాచారం అందించారు. ఆ సమయంలో ఎమ్మెల్యే ఇతర పనులలో బిజీగా ఉండటం వల్ల తన ప్రతినిధిగా కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డిని నెమళ్ళ కుంట గూడెంకు పంపారు. దీనికి తోడు సంబంధిత పార్టీ కార్యకర్తలు అందరూ కలెక్టర్ ప్రోగ్రాంలో హాజరు కావాలని కూడా ఎమ్మెల్యే ఆదేశించారు. లింగాపురం రోడ్డు మరమ్మతులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ మేరకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి అప్పట్లో కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్ ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు సోమవారం జంగిల్ క్లియరెన్స్ పనులకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే రోడ్డు మరమ్మతులు చేపడతామని పంచాయతి రాజ్ అధికారులు వివరించారు.



# లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈరోజు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే చరిత రెడ్డి మాట్లాడుతూ, కొత్తగా పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు తాము ఎంత రేషన్ తీసుకున్నారు, ఏ నెలలో తీసుకోలేదనే వివరాలు ఈ కార్డుల ద్వారా స్పష్టంగా తెలుసుకోవచ్చని ఆమె వివరించారు.

**వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్:** ముఖ్యంగా, 65 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులకు రేషన్ సరుకులు అందించే విషయంలో ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుందని ఎమ్మెల్యే తెలిపారు. వృద్ధులు రేషన్ కేంద్రాలకు రావాల్సిన అవసరం లేకుండా, వారి ఇంటి వద్దకే రేషన్‌ను అందించే విధంగా సచివాలయం సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించినట్లు ఆమె తెలియజేశారు.ఇలాంటి మంచి, పారదర్శక పాలన అందిస్తూ, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వారికి ఆమె ఈ సందరరేగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్, ఎంపీడీఓ, సచివాలయ ఉద్యోగులు, కూటమి పార్టీల నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి.

### మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని.



**మహానంది, పల్లె వెలుగు** గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేసేలా చర్యలు చేపట్టాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్య క్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఎంపీపీ మాట్లాడుతూ.. మహానంది మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. అధికారులు విధుల్లో సమయపాలన పాటించాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు,అధికారుల సమన్వయం చేసుకొని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు.గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై సర్పంచులు, ఎంపిటిసిలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీనరసమ్మ, జడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, డిఆర్ఓ హైమావతి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకరరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత, ఏపీఎం తిరుపాల్ రెడ్డి, మహానంది ఏఎస్సై మోలాలి , డాక్టర్ కరుణాకర్, హౌసింగ్ ఏ ఈ షఫీఉల్లా, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవిగా సాక్షాత్కారం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 29:** ఓంకారం పుణ్యక్షేత్రంలో నవరాత్రుల ఉత్సవాలు పూజలు ఘనంగా జరుగుతూ ఉన్నాయి. సోమవారం సరస్వతి దేవి రూపంలో అమ్మవారు సాక్షాత్కరించారు. అమ్మవారిని ఓం శ్రీ సరస్వతీదేవి అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు అయిన కోదండరామిరెడ్డి ధర్మపత్ని లక్ష్మీదేవి, నందిపాటి నరసింహారెడ్డి ధర్మపత్ని సుమతి పాల్గొన్నట్లు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు.

పల్లె వెలుగు
మంగళవారం 30-09 -2025

# 'అర్జీలను నాణ్యతగా, గడువులోపు పరిష్కరించండి'





## జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల నుంచి అందిన అర్జీలను నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ా%)లో వచ్చిన ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిశీలించాలని ఆమె సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%ూ+=ా%) కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

**అర్జీల పరిష్కారం, ఆడిటింగ్‌పై ద ృష్టి** ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, %ూ+=ా% లాగిన్‌లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీల ఆడిటింగ్‌ను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేశారు. %ూ+=ా% లాగిన్‌ను అధికారులు ఎప్పటికప్పుడు చూస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం (%జమీా%) గ్రీవెన్స్‌కు సంబంధించి వివిధ విభాగాల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ప్రస్తావించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 9, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 2, కలెక్టరేట్ ఏవో వద్ద 3 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అలాగే, జిల్లా రిజిస్ట్రార్, డిఎంహెచ్ఓ, డిఆర్డిఏ పిడి, పంచాయతీ రాజ్, ఏపిఐఐసి జెడ్ఎంల వద్ద ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్‌లో ఉందని, వీటిని తక్షణమే గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ హెచ్చరిక** గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య నిర్వహణ బాగుండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడైనా %×ు=ా% ద్వారా పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేదని ఫిర్యాదులు వస్తే, సంబంధిత సచివాలయ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ విషయంలో జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య సహా పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం.




**పల్లె వెలుగు గోస్పాడు.** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ – ఎయిడ్స్ నియంత్రణ నివారణా విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ మరియు డ్రగ్స్ పై అవగాహన కోసము నంద్యాల జిల్లాకు చేరుకున్న సమగ్ర ఆరోగ్య ప్రచార రథం ద్వారా ఈ రోజు గోస్పాడు మండలము దిబగుటల్లో గ్రామము లో " యువతలో మేలుకో – అవగాహన పేన్చుకో " అనే నినాదముతో ఎల్. ఈ. డీ స్క్రీన్ ద్వారా హెచ్.ఐ. వి %డ% డ్రగ్స్ పట్ల , సుఖవ్యాదులు, పునరుత్పత్తి భాగాల వ్యాదులు, చికిత్స విధానాలు, హేచ్.ఐ.వి పరీక్షలు, ఏ. ఆర్. టి మందులు మరియు రక్తదానం పై ప్రజలకు సంపూర? అవగాహన కలిగించడము జరగింది.ఈఉ సందరరేగా ఏ. పి. సాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ అలీ హైదర్ పర్యవేక్షణ లో భాగంగా మాట్లాడుతూ రాష్ట్రా అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఏ పి సాక్స్ ఆధ్వర్యములో పనిచేస్తున్న స్వచంద సమస్థలు ద్వారా హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో కర్నూలు జిల్లాలో 15 రోజులు నంద్యాల జిల్లాలో 15 రోజులు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తేలిపినారు. ఈ కార్యక్రమములో వైద్యా ఆరోగ్య శాఖా సిబ్బంది లింక వర్కర్ సూపర్వైజర్ మీరామీరేఢీ, స్థానిక ఆశా వర్కర్ ప్రభవతమ్మా, లింక్ వర్కర్ శీలము, ఆంజనేయులు తదితరులు పాల్గోన్నారు .

# సాయి చింటు జయంతి సందర్భంగా తలసేమియా చిన్నారులకు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** సాయి చింటూ జయంతి సందరరేగా వారి మిత్రబ ృందం ఆధ్వర్యంలో తల సేమియా చిన్నారులకు మరియు గరిణీ మహిళల కోసం నంద్యాల బ్లడ్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారుఈ సందరరేగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తమ మిత్రుడు సాయి చింటు తమ మధ్యలో లేడని అనుకోకుండా మిత్రుని జ్ఞాపకార్థం కోసం వారిని స్మరిస్తూ వారి జయంతి , వర్ధంతి వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగానూ గర్వకారణం గాను ఉందన్నారు ఈ మంచి పనిలో తలసేమియా చిన్నారులకు మరియు గరిణీ మహిళల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. వీరి కార్యక్రమాలు ఇలాగే జరగాలని కోరుకుంటూ చింటు మిత్ర బ ృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ అధ్యక్షులు మహబూబ్ గల్లి , నంద్యాల బ్లడ్ సెంటర్ అచ్చు , పవన్ , సంపత్ , మనోహర్ , సుమంత్ , సుభాష్ , ప్రసాద్ , కార్తీక్ , మహేష్ , సాదిక్ , వినయ్ , ఈశ్వర్ , రఘు , భాను ప్రకాష్ , కాజా తదితరులు పాల్గొన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ – ఆర్చి కట్టించాలి.





**పల్లె వెలుగు నంద్యాల.** మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ నందు ఆర్చి కట్టించాలని నంద్యాల ముస్లిం జాయింట్ ఆక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు మరియు పీస్ ఫౌండేషన్, సలీంనగర్ అధ్యక్షులు సమీయుల్లాల ఆధ్వర్యంలో జనాబ్ ఎన్ యండీ ఫరూక్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, మబూన్నీ సా, మున్సిపల్ చైర్పర్సన్, శేషన్న మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిల్ సభ్యులను కలిసి నంద్యాల పట్టణంలో సలీం నగర్‌లో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా " "మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్" అనే పేరు తో ఒక ఆర్చి ని మున్సిపాలిటీ వారు తమ ఖర్చులతో నిర్మించాలని వినతి పత్రాలు అందజేయడం జరిగింది. మంత్రి, చైర్మన్, అధికారులు, కౌన్సిలర్లు సుముఖంగా స్పందిస్తూ, తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు, మొట్టమొదటి విద్యామంత్రి, ఇస్లామిక్ పండితుడు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మ ృతిలో గతంలో "మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్ (మాకా సర్కిల్)" అని నామకరణం చేయడం జరిగింది. నంద్యాలలో ఉన్న ముస్లిం ప్రజా సంఘాలన్నీ కలిసి సుదీర పోరాటం తర్వాత ఈ సర్కిల్‌ను సాధించుకున్నాము. ఇస్లాం మతంలో విగ్రహాలు పెట్టడం మత విరుద్ధం కావున, ఇక్కడ ఆయన పేరుతో ఒక స్థూపం కట్టడం జరిగింది. కానీ, నేడు ఈ సర్కిల్‌కు పెట్టబడిన పేరు చిన్న అక్షరాలతో స్థూపం కింద ఎక్కడో ఉండటం వల్ల, దానిని వెతికి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మ ృతిని తగ్గించే విధంగా ఉంది. కాబట్టి, ఈ ప్రాంతంలో మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఒక పెద్ద ఆర్చి నిర్మించి, దానిపై "మౌలానా అబుల్ కలాం ఆజాద్ సర్కిల్" అని స్పష్టంగా రాయించాలని, ఈ విషయమై మున్సిపాలిటీ వారు తగిన చర్యలు తీసుకుని, తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇది నంద్యాల పట్టణంలో

చారిత్రక ప్రాధాన్యతను కాపాడటమే కాకుండా, సమాజంలో శాంతి మరియు ఐక్యతను పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ బాబా ఫక్రుద్దీన్, కౌన్సిలర్ బాసిత్, నూర్ బాషా, ఎస్ డి పి ఐ మజీద్ ఖాన్, వెజిటబుల్ మార్కెట్ అధ్యక్షులు అర్షద్ హుస్సేన్, జబ్బార్,జావీద్, సుహేల్ జక్కీవుల్లా , హిదాయతుల్లా ఖాన్, గౌస్ పీర్ పైలెట్, ముర్షద్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై జరిగిన, జరిగే అన్యాయాలను డిజిటలైజ్డ్ చేయండి.



## న్యాయం తప్పకుండా చేస్తాం. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసీపీ నేతలపై, కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలు, దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షపూరిత చర్యలను అన్నింటిని రిజిస్టర్ చేసేందుకు రూపొందించిన డిజిటల్ బుక్ కోసం క్యూఆర్ కోడ్ ద్వార స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక కార్యాలయంలో డిజిటల్ బుక్ లో నమోదు కొరకు రూపొందించిన క్యూఆర్ కోడ్ పోస్టర్లను శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి , వైసీపీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ భాషా మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రామసుబ్బారెడ్డి, రాష్ట్ర మాజీ ఉమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు డా.శశికళారెడ్డి, నంద్యాల మండల వైసీపీ అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, డిస్ట్రిక్ట్ ఇనటలెక్చువల్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, డిస్ట్రిక్ట్ స్పోక్ పర్సన్ అనీల్ అమ ృతరాజ్, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, , ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, నెరవాటి సత్యనారాయణ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమాన్ని పక్కన పెట్టి వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, మర్డర్లు, కక్షసాధింపు చర్యలు, ఆస్తుల విధ్వంసం, ఆక్రమణలు, ఇలా అనేక అన్యాయాలకు తెరతీసిందని అన్నారు. ఇటువంటి చర్యలను కాలం మరచిపోవచ్చుని, జరిగిన అన్యాయాలను, అక్రమాలను మరచి పోకుండా బధ్రపరిచేందుకు వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ను రూపొందించడం జరిగిందని, ఇవ్వబడిన క్యూర్ కోడ్ ను స్కాన్ చేసి అందులో



జరిగిన అన్యాయాలను రిజిస్టర్ చేయాలని కోరడం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన కాలంలో అధికారులు అన్యాయంగా వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడం జరుగుతుందని, ఇటువంటి వారు భవిషత్తులో జవాబు చెప్పకతప్పదని, మూల్యం చెల్లించక తప్పదని, వడ్డీతో సహా బదులు ఇవ్వాల్సి వస్తుందన్నారు



# కొలిమిగుండ్లలో రక్తదాన శిబిరం.



**పల్లె వెలుగు కోలిమిగుండ్ల.** నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు కొలిమిగుండ్లలో రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించిన సేవా పక్షోత్సవం కార్యక్రమంలో కొలిమిగుండ్లలో రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు ముఖ్య అతిథిగా హాజరై, రక్తదానం చేసిన ప్రజలను అభినందించారు.కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా, నిమ్మకాయల సుధాకర్, బాలు, మండల నాయకులు, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రక్తదానం జరిగింది, ఇది ప్రజల మధ్య సేవా భావాన్ని చాటింది.అభిరుచి మధు మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందరరేగా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణం. రక్తదానం కేవలం ఆరోగ్య పరిరక్షణకు మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేయడం ద్వారా మనందరికీ కొత్త సూార్తినిస్తుంది. నంద్యాల జిల్లా ప్రజలు కూడా ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని దేశాభివ ృద్ధికి సహకరిస్తున్నారు" అని అన్నారు.అలాగే, ఆయన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా సంక్షేమ పథకాలను, ఆరోగ్య, విద్య, మౌలిక సౌకర్యాల అభివ ృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణ ప్రాంత అభివ ృద్ధి, యువతకు అవకాశాల సృష్టికు బిజెపి నేతలుగా ప్రత్యేక శ్రద్ధ పెట్టుతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అభిరుచి మధు నాయకత్వం వలన స్థానికులలో రాజకీయ అవగాహన, సేవా భావం పెరుగుతోందని పేర్కొన్నారు. రక్తదాన శిబిరం తర్వాత స్థానికులు ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే అవకాశాలపై ప్రశ్నలు అడిగి, ప్రత్యక్ష మార్గనిర్దేశాన్ని పొందడం ప్రత్యేకంగా ఆకర్షణీయంగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా కొలిమిగుండ్ల ప్రజలు సేవా, భరోసా, మరియు నాయకత్వంలో భాగస్వామ్యం అనే సందేశాన్ని స్పష్టంగా అందుకున్నారు.



# 'ప్రతి ఫిర్యాదుపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం': జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదుపైనా త్వరితగతిన విచారణ జరిపి, చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ా%)లో వచ్చిన వినతులపై సత్వరమే స్పందించాలని పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. సోమవారం, కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకుని, వినతులను స్వీకరించారు. కార్యక్రమానికి 79 ఫిర్యాదులు

ఈరోజు నిర్వహించిన %ూ+=ా% కార్యక్రమానికి మొత్తం 79 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులలో ప్రధానంగా మోసాలు, భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, సైబర్ నేరాలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి.

ముఖ్య ఫిర్యాదులు ఇవే:

ఉద్యోగాల పేరుతో మోసం: కర్నూలుకు చెందిన మాధవప్ప అనే వ్యక్తి ఎయిడెడ్ స్కూల్‌లో టీచర్, క్లర్క్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి తన వద్ద రూ. 14.50 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఎల్. వెంకయ్య నగర్‌కు చెందిన కె. దొరస్వామి ఫిర్యాదు చేశారు. సైబర్ నేరం: బీటెక్ చదివిన తాను పైథాన్ డెవలపర్ ఉద్యోగం పేరుతో ఫేక్ కాల్ వచ్చిందని, యాక్సిస్ బ్యాంక్ ఖాతా తెరిపించి, ఫీజుల పేరుతో రూ. 12,500 కట్టించుకుని సైబర్ నేరగాళ్లు మోసం చేశారని మద్దూర్ సుబ్బారెడ్డి నగర్‌కు చెందిన సోహేల్ ఫిర్యాదు చేశారు.నకిలీ ప్రాంసరీ నోట్లు: తన సంతకాలతో రూ. 20 లక్షలకు నకిలీ ప్రాంసరీ నోట్లు స ృష్టించి మోసం చేస్తున్న నన్నూరులో పనిచేసే ఆదినారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్‌కు చెందిన జి. రామేశ్వరరెడ్డి వినతి పత్రం సమర్పించారు. వ్యక్తి అద ృశ్యం: తమ తల్లి నాగమణి (38) వారం రోజుల నుండి కనపడటం లేదని, ఆచూకీ తెలియజేసి న్యాయం చేయాలని బుధవార పేటకు చెందిన కుమారుడు గణేష్, కుమార్తె రాణి ఫిర్యాదు చేశారు. ఓ ఆటో డ్రైవర్‌పై అనుమానం ఉందని తెలిపారు.

పంట దౌర్జన్యం: పొలంలో తాము వేసిన కంది, సజ్జ పంట కోతకు వచ్చే సమయంలోనే, బాజిగిరితో కలిసి కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా పంటను కోసుకుని వెళ్లిపోయారని, నష్టం పరిహారం ఇప్పించాలని గోనెగండ్ల మండలం, పెద్దనాటూరు గ్రామానికి చెందిన దస్తగిరి మొరపెట్టుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన అన్ని సమస్యలపై చట్ట ప్రకారం విచారణ జరిపి, త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఈ సందరరేగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సిఐలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.



**కార్మికులంతా తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.**

**పారిశుద్ధ్య కార్మికులకు అండగా ప్రభుత్వం.**

**సఫాయి మిత్ర సురక్ష శివిర్ వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పరిశుభ్రత విషయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పురపాలక సంఘం పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల కోసం సఫాయి మిత్ర సురక్ష శివిర్ కార్యక్రమంలో భాగంగా శాంతిరాం జనరల్ ఆస్పత్రి, వైద్య కళాశాల సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు ఎల్లప్పుడూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీధుల శుభ్రత, మురుగు కాలువలలో చెత్త తొలగింపు, ప్రమాదకర వ్యర్థాల పారవేత వంటి పనుల సమయంలో రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ అవసరమైన అన్ని రకాల సహాయం అందిస్తోందని తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు అందజేస్తున్నామని, భవిష్యత్తులో కూడా క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత 15 రోజులుగా స్వఛతాహి సేవా కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు శాంతిరామ్ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ధన్యవాదాలు తెలిపారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని ఆమె అన్నారు. ఇంటిలో శుభ్రం చేసుకున్న చెత్తను రోడ్లపై,




కాలువల్లో, ఖాళీ ప్రదేశాల్లో పారేయడం వల్ల పారిశుద్ధ్య సిబ్బంది మళ్లీ శ్రమించి పరిశుభ్రం చేయాల్సి వస్తోందని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆస్పత్రులను తమవిగా భావించి పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత తీసుకోవాలని ప్రజలను కోరారు. అలాగే సిబ్బంది ప్రభుత్వం అందజేస్తున్న గ్లౌజులు, మాస్కులు వంటి రక్షణ పరికరాలు తప్పనిసరిగా వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఎవరూ మొహమాటపడకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన మందులు పొందాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులతో పాటు బీపీ, షుగర్, కార్డియాక్ అరెస్ట్, డయేరియా, క్యాన్సర్ వంటి వ్యాధులు తెలియకుండా వచ్చే అవకాశం ఉండటంతో నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. అంకిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, సిబ్బంది, కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## 'పోలీస్ సేవలు అభినందనీయం': పదవీ విరమణ చేసిన అధికారులను సన్మానించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సుదీర్ఘకాలం పోలీసు శాఖలో అందించిన సేవలు అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ అన్నారు. పదవీ విరమణ చేసిన అధికారులు, సిబ్బంది తమ కుటుంబాలతో సంతోషంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. సోమవారం, జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పదవీ విరమణ చేసిన ఏఆర్ డీఎస్పీ కె. భాస్కర్ రావు మరియు వెల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్సై బి. శివరామి రెడ్డి లను జిల్లా ఎస్పీ సన్మానించారు.

**శాలువా, పూలమాలతో సత్కారం:** ఈ సందర్భంగా ఎస్పీ పదవీ విరమణ చేసిన అధికారులకు శాలువా, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పోలీసు శాఖకు వారు అందించిన సేవలను ఆయన కొనియాడారు. పదవీ విరమణ తర్వాత ఏవైనా సమస్యలు ఎదురైతే, నేరుగా తనను సంప్రదించవచ్చని ఎస్పీ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, సీఐలు తేజమూర్తి, కేశవ రెడ్డి, శివశంకర్, గుణశేఖర్ బాబు, వేణుగోపాల్, ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ఎస్సైలు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి.





**పిజిఆర్ఎస్‌కు 263 దరఖాస్తులు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ద్వారా స్వీకరించే అర్జీల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.లిమఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించి, సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. జిల్లాలో గత ఏడాది జూన్ 15 నుండి ఇప్పటి వరకు మొత్తం 43,143 అర్జీలు స్వీకరించబడ్డాయని, అందులో సరైన రీతిలో ఎండార్స్ చేయకపోవడం వల్ల 471 దరఖాస్తులు రీ%--%ఓపెన్ అయ్యాయని తెలిపారు. ప్రతి అధికారి రీ%--%ఓపెన్ అయిన దరఖాస్తులపై పూర్తి ద ృష్టి సారించి పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ప్రస్తుతం నిరీ?త కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 1,926 దరఖాస్తులు ఉన్నాయని, అందులో రెవెన్యూ %--% 1,038, సర్వే %--% 394, పోలీస్ %--% 130 తదితర శాఖల్లో పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఆడిట్‌లో లోపాలు గుర్తించిన ఫిర్యాదులను తప్పనిసరిగా రీ%--%ఓపెన్ చేసి, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ సేకరణలో డోన్ రూరల్, గడివేముల, గోస్పాడు, జూపాడుబంగ్లా, మిడుతూరు, సంజామల, రుద్రవరం, పాములపాడు, వెలుగోడు తదితర 15 మండలాలు గత రెండు వారాలుగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కలెక్టర్ గుర్తించారు. వెంటనే ఫీడ్బ్యాక్ సేకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:** 1)బండి ఆత్మకూరు మండలం, బోజనం గ్రామానికి చెందిన సి. కుమారి %--% సర్వే నెం.244/ఎలో 1.5 ఎకరాల భూమిని 1983 నుండి సాగు చేసుకుంటున్నా, ఆన్‌లైన్ రికార్డుల్లో అది ప్రభుత్వ భూమిగా చూపుతుందని, దానిని పట్టా భూమిగా మార్చాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

2)నంద్యాల పట్టణానికి చెందిన వి. దివిజి %--% శ్రీనివాస నగర్‌లోని టిటిడి కళ్యాణ మండపం వద్ద అధిక వర్షాల వల్ల డ్రైనేజ్ గోడ కూలిపోవడంతో నీరు రోడ్లపైకి పొంగిపోతోందని, దీని వలన అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. 3) నంద్యాలకు చెందిన షేక్ ఇస్మాయిల్ %--% తాను ఇంతవరకు సొంత ఇల్లు లేకపోవడంతో ప్రభుత్వం తనకు ఇంటి స్థలం కేటాయించాలని అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 263 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిరీ?త గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## అకాల వర్షాలతో పంట నష్టం: రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి : కాటసాని డిమాండ్




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఓర్వకల్లు మండలంలో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తి, పొగాకు రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రైతులు నష్టపోయిన ప్రాంతాలను ఆయన ఈరోజు పర్యటించారు.

**పంటల దుస్థితి పరిశీలన** హుసేనాపురం గ్రామంలోని పత్తి చేన్లను కాటసాని రాంభూపాల్ రెడ్డి పరిశీలించారు. రైతులతో మాట్లాడి, పొలాల్లో నీరు నిలిచిపోయి, పత్తి కాయలు బూజు పట్టి కూలిపోయిన పరిస్థితిని తెలుసుకున్నారు. "రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారికి న్యాయం జరగాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించాలి. వ్యవసాయ కార్యకలాపాలను కొనసాగించడానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, ఇతర సహాయాన్ని ప్రభుత్వం అందించాలి," అని ఆయన విజ్ఞప్తి చేశారు.

**గత పాలనను గుర్తు చేసిన కాటసాని** గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు అందించిన సహాయాన్ని ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి గుర్తు చేశారు. "గత ప్రభుత్వంలో క్రాప్ ఇన్సూరెన్స్ కింద కేవలం ఒక్క రూపాయి కడితే రైతులందరికీ భరోసా లభించింది. ఇప్పుడు రైతులు ఈ కష్టకాలంలో యూరియా దొరకక, మార్కెట్‌లో సరైన ధర రాక ఇబ్బందులు పడుతున్నారు," అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**రైతు సంక్షేమమే ముఖ్యం:** రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని, వ్యవసాయంపై ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. "మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు, రైతులకు ముందుగా న్యాయం చేయండి" అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**ప్రధాని ద ృష్టికి తీసుకెళ్తాం:** అక్టోబర్ 16న కర్నూలుకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద ృష్టికి కూడా ఈ ప్రాంత రైతుల సమస్యలను తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటుందని, వారి సమస్యలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇస్తూ, ఈ కార్యక్రమంలో హుసేనాపురం రైతులు, మండల నాయకులు పాల్గొన్నారు.



## సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



దొర్నిపాడు సెప్టెంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ దసరా పండుగను పురస్కరించుకొని శరన్నవరాత్రుల్లో భాగంగా సోమవారం సరస్వతీ దేవి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు, నవరాత్రుల్లో అమ్మవారిని రోజు ఒక అలంకరణతో దొర్నిపాడుమండల ఆర్యవైశ్య సోదరులు చేసి నిత్య పూజలు నిర్వహిస్తున్నారు పూజా కార్యక్రమాలలో సముద్రాల రమేష్ బాబు, సతీమణి సరళ ,సముద్రాల శ్రీనివాసులు, సుమలత, దంపతులు తోపాటు ఆర్యవైశ్య సోదరులు ప్రజలు పాల్గొన్నారు పూజా కార్యక్రమాల అనంతరము భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు

## బేతంచెర్ల లో 12 వ రోజు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం.

బేతంచెర్ల సెప్టెంబర్ 29 . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వఛతే ఈ సేవ కార్యక్రమంలో భాగంగా, 12వ రోజు సోమవారం బేతంచెర్ల పట్టణంలోని అంగళ్ళ బజార్ ప్రాంతంలోస్వఛతే హీ సేవా కార్యక్రమంబేతంచెర్ల నగర పంచాయతి కమీషనర్ డి. హరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగల్ల బజార్ ప్రాంత ప్రజలను భాగస్వాములుగా చేసి, ప్రజల నుద్దేశించి కమషనర్ మాట్లాడుతూ మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం వలన ఎలాంటి వ్యాధులు దరిచేరవని, మీ ఇంటి నుండి వెలువడే తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్తను విడదీసి, మీ ఇంటి వద్దకు వచ్చే మా శానిటేషన్ సిబ్బందికి అందజేయాలని తెలియజేశారు. తదుపరి ఆ ఏరియా ప్రజల సమస్యలు తెలుసుకుని, వీధుల్లో దోమల మందు స్వయంగా స్ప్రే చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమానికి వచ్చిన ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## ప్రభుత్వం మారింది పనులు నిలిచాయి

### ప్రారంభానికి నోచుకోని గ్రామ సచివాలయాలు

దొర్నిపాడుసెప్టెంబర్ 29 పల్లె వెలుగు న్యూస్ ప్రజలకు అందుబాటులో కార్యాలయాలు, అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలనేలక్ష్యంతో గత ప్రభుత్వం రైతుల కొరకు రైతు భరోసా కేంద్రాలను, ప్రజల కోసం గ్రామ సచివాలయ భవన నిర్మాణాలను చేపట్టింది, చాలా మండలాలలో నిర్మాణాలు పూర్తి చేశారు, కానీ దొర్నిపాడు మండలంలో మాత్రం ప్రభుత్వం మారడంతోనో లేక కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతోనో పిల్లర్లకే పరిమితమై పనులు నిలిచిపోయి బేస్ మట్టాలతో దర్శనమిస్తున్నాయి ,మండలంలోని చాకరాజు వేముల, గుండుపాపల గ్రామాలలో సచివాలయ భవనాలు పూర్తి అయిన ప్రారంభానికి నోచుకోలేదు, కొండాపురం, గోవిం దిన్నే గ్రామాలలో పిల్లర్లకే పరిమితమయ్యాయి ,అదే విధంగా గుండుపాపల, కొత్తపల్లె, గోవిందిన్నే కొండాపురం, చాకరాజు వేముల,గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు మొదలు పెట్టలేదని సమాచారం, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజలకు గత ప్రభుత్వం చేపట్టిన నిర్మాణ పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేసి ప్రభుత్వ సేవలనుప్రజలకు అందించాలనిదొర్నిపాడు మండల ప్రజలుకోరుచున్నారు



# మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు





పల్లె వెలుగు నంద్యాల. ):నంద్యాల ... 12 సంవత్సరాల తర్వాత నంద్యాలలో జరిగిన పెన్షనర్స్ అసోసియేషన్ ఎన్నికలలు (26 వ తేదీ) నిర్వహించడం జరిగిందన్నారు ఈ ఎన్నికలలో ఏనుగు గుర్తు ఘన విజయం సాధించడంతో నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ను మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముందుగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు . భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా నా ద ృష్టికి తీసుకురావాలని వాటిని కచ్చితంగా పరిష్కరిస్తామని పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామసుబ్బయ్య , సహ అధ్యక్షులు గఫార్ , కోశాధికారి ఖాసిం వలి , ఉపాధ్యక్షులు డేవిడ్ , పద్మనాభం , రంగనాథరావు , ప్రధాన కార్యదర్శి లింగస్వామి , రిటైర్డ్ లెక్చరర్ తోటరామయ్య , రిటైర్డ్ హెచ్ఎం జగన్ మోహన్ రెడ్డి , సుబ్బారాయుడు , తోట రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 76 ఫిర్యాదులు.




## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.
## జిల్లా ఎస్పీ సునీల్ షెరాన ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 29-09-2025) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 76 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

**ఫిర్యాదులలో కొన్ని..** 1). మా ఇంటికి రస్తా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ, బెదిరిస్తూ దాడులు చేస్తున్నాడని, మేము కోర్టు నుండి రాస్తా మాదేనని జడ్జిమెంట్ కాగితాలు ఉన్నా కూడా ఇబ్బంది పెడుతున్నాడని మాకు న్యాయం చేయండని చాగలమర్రి మండలం మద్దూరు గ్రామానికి చెందిన చిన్న పుల్లయ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2). మా నాన్న 2000 సంవత్సరంలో 1.20 సెంట్లు స్థలం కొన్నారు. మా అనుభవంలోని పొలంని సాగు చేసుకోవడానికి వెళ్తుంటే వడ్డే .వెంకటేశ్వర్లు మరియు శ్రీనివాసులు అనువారు దౌర్జన్యంగా పొలంలోకి వెళ్లకుండా అడ్డుపడుతున్నారని మాకు న్యాయం చేయండని డోన్ మండలం కొత్తచెరువు గ్రామానికి చెందిన రామక ృష? రాజేశ్వరి ,మహాలక్ష్మి అనువారు జిల్లా ఎస్పీ కి



ఫిర్యాదు చేశారు. 3). మాకు ఆళ్లగడ్డ తాలూక దేవరాయపురం గ్రామం నందు 2.60 సెంట్లు భూమి కలదు. సదరు కులమునకు నీళ్లు రాకుండా పంట కాలువను చేయనీయకుండా బెజవాడ సుబ్బారావు మరికొందరు అడ్డుపడుతూ దౌర్జన్యాలు చేస్తున్నారని నాకు న్యాయం చేయండని నంద్యాలకు చెందిన లక్ష్మీ చౌడేశ్వరి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ స్పందించి త్వరగా సమస్యలు పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# స్త్రీ పథకంలో పరిశ్రమల కార్మికులు తప్పనిసరిగా నమోదు కావాలి.

## పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు కూడా అర్హులు.
## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

**పల్లె వెలుగు నంద్యాల.** జిల్లాలోని చిన్న పరిశ్రమల నుండి పెద్ద పరిశ్రమల వరకు పనిచేస్తున్న కార్మికులంతా స్త్రీ పథకం (%యాఎెష్ట్రవఎవ టశీత్ ప్త్రవ్రాతీశీఎశీఅశీఅ శీట =వస్త్రఅర్‌తీఫ్‌అశీఅ శీట జుఎజూశ్రీశీఎవతీం ఖఅస జుఎజూశ్రీశీఎవవం -- వ్రా=జుజు%, 2025) మరియు క్షమాభిక్ష పథకంలో తప్పనిసరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన సమావేశంలో ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ( ఈ ఎస్ ఐ సి), తిరుపతి డిప్యూటీ డైరెక్టర్ క ృష? కుమార్, ఈ ఎస్ ఐ సి సామాజిక భద్రతా పథకం యొక్క ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వేతనం రూ.21 వేల లోపు ఉన్న ఉద్యోగులందరూ ఈ పథకంలో నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా ఈ పథకంలో భాగం కావచ్చని తెలిపారు. ఈ పథకంలో ఉద్యోగి వేతనం నుండి 0.75%, పరిశ్రమ యాజమాన్యం నుండి 3.25% చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఈ పథకం కింద ఉద్యోగి అనారోగ్యం కారణంగా సెలవులో ఉన్నప్పటికీ వేతనం చెల్లింపుతో పాటు అవసరమైన అన్ని వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించనుందని కలెక్టర్ తెలిపారు. అలాగే మహిళా ఉద్యోగుల కోసం ప్రసూతి ప్రయోజనం కింద గరిష్టంగా 26 వారాల పాటు 100 శాతం సగటు రోజువారీ వేతనం చెల్లింపు జరుగుతుందని తెలిపారు. పనికి సంబంధించిన గాయం లేదా అనారోగ్యం కారణంగా తాత్కాలికంగా లేదా శాశ్వతంగా వైకల్యం ఏర్పడిన సందర్భంలో అశక్తత ప్రయోజనం రూపంలో నెలవారీ చెల్లింపు లభిస్తుందని వివరించారు. ఉద్యోగి మరణించినప్పుడు అతని ఆధారితులకు నెలవారీ పింఛన్ రూపంలో ఆర్థిక సహాయం అందించే సదుపాయం కూడా ఈ పథకం కింద ఉన్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే విధంగా,




పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు సంవత్సరానికి రూ.120/- రుసుము చెల్లించి వైద్య సదుపాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. కుటుంబంలో అమ్మాయి ఉంటే వివాహం అయ్యేంత వరకు, అబ్బాయి ఉంటే 21 ఏళ్ల వయసు వరకు వారికి కూడా ఈ వైద్య సదుపాయాలు లభిస్తాయని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 8 శాతం మంది మాత్రమే ఈ పథకంలో నమోదు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది సహా అందరూ నమోదు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# జిఎస్టి యాప్‌లో రిజిస్ట్రేషన్ తక్షణమే పూర్తి చేయాలి.

## జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్.

**పల్లె వెలుగు నంద్యాల.** జీఎస్టీపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ ముందుగా జిఎస్టి యాప్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం ఆయన మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జీఎస్టీ రేట్లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సందర్శించిన ఇళ్ల వివరాలు, ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు సమావేశాలు నిర్వహించి పక్కా ప్రణాళిక రూపొందించుకుని అవగాహన కార్యక్రమాలను అమలు చేయాలని ఆయన సూచించారు. ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభమైన శాఖల వారీ షెడ్యూల్‌ను వచ్చే నెల 19వ తేదీ వరకు కొనసాగించాలని పేర్కొన్నారు. మొదటి వారం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు మెప్మా, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామస్థాయిలో ఆర్పీలు, ఏపిఎంలు, సిసిలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ సభల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. రెండవ వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, పరిశ్రమలు, చేనేత శాఖలు వర్క్‌షాప్‌లు నిర్వహించాలని సూచించారు. మూడవ వారం అక్టోబర్ 9 నుండి 15 వరకు మున్సిపల్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా ప్రచారం చేయడంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్త ృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రుల పరిధిలో జీఎస్టీ 2.0పై అవగాహన మేళాలను డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిజిహెచ్ సూపరింటెండెంట్




పర్యవేక్షణలో జరగాలని ఆదేశించారు. నాలుగవ వారం అక్టోబర్ 16 నుండి 19 వరకు టూరిజం, రవాణా, విద్యుత్ శాఖలు ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. అనంతరం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ద్వారా వినియోగదారులకు లభించే ప్రయోజనాలను వివరించే కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే జిల్లా వాటర్ బులెటిన్ కూడా ఆవిష్కరించారు.

# టీబి బాధితులు జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా అదనపు వైద్యాధికారి శారదమ్మ

**బండి ఆత్మకూరు వెలుగు సెప్టెంబర్ 29:** టీబి వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి పుట్ల శారదమ్మ అన్నారు. సోమవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు వారాల కంటే ఎక్కువ దగ్గు ఉన్న, రక్తంతో కఫం వచ్చిన బరువు తగ్గుతున్న సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబి నిర్ధారణ అయితే చికిత్స పూర్తిగా ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. వారికోసం పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టీబి వ్యాధిగ్రస్తుల రికార్డులను ఆమెకార్డులను ఆమె పరిశీలించారు. బండి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ప్రస్తుతం 24 టీబి కేసులు ఉన్నాయని, ఈ సంవత్సరం 893 మంది అనుమానితులకు టీబీ పరీక్షలను నిర్వహించినట్లు వైద్యాధికారులు సబిత, భావన రెడ్డి జిల్లా అదనపు వైద్యాధికారికి తెలియజేశారు. ప్రతినెలా ఆశా కార్యకర్తల ద్వారా టీవీ వ్యాధిగ్రస్తుల ఇంటికి మందులను పంపిణీ చేస్తున్నామని సంచార చికిత్స ద్వారా టీబి వ్యాధి గ్రస్తుల ఆరోగ్యం పై ఆరాతీ స్తున్నట్లుగా వైద్యులు వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి టీబి వ్యాధిగ్రస్తులకు సరైన వైద్య సేవలు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి శారద ఆసుపత్రి వైద్యాధికారులకు సూచించారు.



# సాయి చింటు జయంతి సందర్భంగా తలసేమియా చిన్నారులకు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల పల్లెవెలుగు** నంద్యాల .... సాయి చింటూ జయంతి సందర్భంగా వారి మిత్రబ ృందం ఆధ్వర్యంలో తల సేమియా చిన్నారులకు మరియు గర్భిణీ మహిళల కోసం నంద్యాల బ్లడ్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ తమ మిత్రుడు సాయి చింటు తమ మధ్యలో లేదని అనుకోకుండా మిత్రుని జ్ఞాపకార్థం కోసం వారిని స్మరిస్తూ వారి జయంతి , వర్ధంతి వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగానూ గర్వకారణం గాను ఉందన్నారు ఈ మంచి పనిలో తలసేమియా చిన్నారులకు మరియు గర్భిణీ మహిళల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అన్నారు వీరి కార్యక్రమాలు ఇలాగే జరగాలని కోరుకుంటూ చింటు మిత్ర బ ృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు .. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ అధ్యక్షులు మహబూబ్ గల్లి , నంద్యాల బ్లడ్ సెంటర్ అచ్చు , పవన్ , సంపత్ , మనోహర్ , సుమంత్ , సుభాష్ , ప్రసాద్ , కార్తీక్ , మహేష్ , సాదిక్ , వినయ్ , ఈశ్వర్ , రఘు , భాను ప్రకాష్ , కాజా పాల్గొన్నారు



# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను 50 సం!! నిండిన వారిని తొలగించరాదు, సీఐటీయూ .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి శానిటేషన్ కార్మికులకు వయసు 50 సంవత్సరాలు దాటిన వాళ్లను ఉద్యోగాల నుంచి తీసేస్తామని కాంట్రాక్టర్లు బెదిరించడం అన్యాయం అని ప్రభుత్వమే 60 సంవత్సరాలు వయోపరిమితి పెంచింది. కానీ కాంట్రాక్టర్లు మాత్రం ప్రభుత్వ నిర?యాలకు వ్యతిరేకంగా శానిటేషన్ కార్మికులను బెదిరింపులకు గురి చేయడం చాలా అన్యాయమని, 50 సంవత్సరాల ఉన్న వాళ్లను తీసివేస్తామని ధోరణిని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న ,బాల వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వమే ఉద్యోగులకు 60 సంవత్సరాలు పెంచిన విషయం కాంట్రాక్టర్లకు తెలియదా దాదాపు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ కార్మికులుగా 15, 20 సంవత్సరాలు నుంచి పనిచేస్తున్న కార్మికులను 50 సంవత్సరాలు నిండినాయి అనే నేపంతో తొలగించడం దుర్మార్గమైన చర్యగా ఉందని అన్నారు . ఇలాంటి ప్రయత్నాలు విరమించుకోకపోతే సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను అంత కలిపి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను ఉద ృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు నాయకురాళ్లు చిన్నమ్మ, రాజమ్మ, వెంకటేశ్వరమ్మ, సులోచన, సునీత, హరిప్రియ, ఏ లక్ష్మీదేవి, మంగమ్మ, నీలావతి తో పాటు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు .

# బన్నీ ఉత్సవాలకు ఏర్పాట్లు



**హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్29** దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవాలు అక్టోబరు 2వ తేదీన జరగనున్నాయి. ఈ ఉత్సవ కార్యక్రమాలకు రాబోయే భక్తులకు ఎలాంటి లోటు రాకుండగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎస్ ఐ దిలీప్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవరగట్టు పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులకు పార్కింగ్, లైటింగ్, భద్రత చర్యల గురించి రోడ్డు, భవనాల శాఖ అధికారి, మండల అభివ ృద్ధి అధికారులతో ఎస్సై చర్చించారు. వీరితోపాటు పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, షఫీ, పోలీస్ సిబ్బంది, తదితర అధికారులు ఉన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



**హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్29** రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మండలంలోని పలు ప్రాంతాలలో సోమవారం ప్రారంభించారు. నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందని టిడిపి సీనియర్ నాయకులు ఆరుభట్ల గిరి మల్ల, ముల్ల నేబిరసూల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గ్రామంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్యూర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌర సరఫరాల వ్యవస్థలో పాదదర్శకత తీసుకు రానున్నారన్నారు. కార్యక్రమంలో డీలర్లు బాబు సాబ్, పంపావతి, రాఘు, కూటమి నాయకులు రంగప్ప, బ్రహ్మయ్య, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానముకు వెండి మంగళకుంభహారతి విరాళం....



**రుద్రవరం.పల్లె వెలుగు:** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానముకు 1/2 కేజీ వెండి కుంభ మంగళహారతి కలశాన్ని ఆలయానికి విరాళంగా దాతలు అందజేశారు. సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు వారనాసి గోపి శర్మ మాట్లాడుతూనంద్యాల పట్టణం వాస్తవ్యులు దివంగత గెల్వి కొండయ్య ధర్మపత్ని శ్యామలాదేవి కుమారుడు గెల్వి చంద్రబాను వీరి ధర్మపత్ని గీతమహాలక్ష్మికుమారుడు గెల్విఆర్య దీక్షిత్ శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వాసా పుర వెంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతి సేవార్థం వెండి కుంభహారతి కలిశాన్ని ఆలయ కోశాధికారి కానాల ఈడిగ వెంకట నరసింహులు ఆలయ అర్చకుల సమక్షంలో విరాళంగా అందజేశారన్నారు. అర్చకులు శివ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 23 వినతులు.

**తిరుపతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 29** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కు 23 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 18 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించగా, ఐదు మంది ఫోన్ ద్వారా సమస్యలు తెలిపారు. వినాయక సాగర్ లో పాడైన పరికరాలు మరమ్మత్తులు చేయించాలని, రవీంద్ర నగర్ లో ప్రజలకు త్రాగునీటి వసతి కల్పించాలని, పద్మావతి పార్క్ వద్ద అకతాయిలు మద్యం సేవిస్తున్నారని, వాహనాలు పార్క్ చేయకుండా దిమ్మెలు ఏర్పాటు చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, భవానీ నగర్ నందు తెలుగు గంగ నీరు ఎక్కువ సమయం పంపిణీ చేయాలని, భవానీ నగర్ నందు ప్రమాదంగా ఉన్న కాలువపై బండలు వేయాలని, యాదవకాలని లో భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు చేయాలని, తిమ్మినాయుడు పాలెం లో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అన్ని పిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, ఏసిపిలు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉండాలి




**మహిళ రక్షణకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి**

**ఐడి లిక్కర్ ఫ్రీగా జిల్లాను తీర్చిదిద్దాం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

పల్లె వెలుగు నంద్యాల. మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉంచి వాటి నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డ్రగ్స్ వద్దు బ్రో" అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఎస్పీ మంద జవాలి అలోన్స్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ.... జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై గట్టి నిఘా ఉంచి జిల్లాను మత్తు పదార్థాల లేని జిల్లాగా తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా పది, ఇంటర్మీడియట్, డిగ్రీ తప్పిపోయిన విద్యార్థులపై పక్కగా దృష్టి సారించాలన్నారు. అందుకు గాను ప్రభుత్వం జిల్లాలో మత్తు పదార్థాల లభ్యత ఏమైనా ఉందా ? మహిళల పట్ల పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారు ? తదితర అంశాలపై పబ్లిక్ పర్సెప్షన్ ఆధారంగా ఫీడ్ బ్యాక్ తీసుకొని జిల్లాకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. పబ్లిక్ పర్సెప్షన్ ను ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్, వాట్సాప్ గవర్నర్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందన్నారు. అందుకు ప్రజలకు ఉత్తమ సేవలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల నివారణ కోసం పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు బోధిస్తూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలల్లో, ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ప్రతి నెలలో సమావేశాలు నిర్వహించేలా చూడాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నుండి విముక్తి పొందడం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో డిఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా గృహిణులు ఇంటి ముందు కళ్ళాపి కోసం ఉపయోగించే సౌభాగ్య పౌడర్ ప్రజలకు అందుబాటులో లేకుండా చూడాలన్నారు. జిల్లాలో అత్యధికంగా శైవ క్షేత్రాలు ఉన్న నేపథ్యంలో అక్కడే నివాసం ఏర్పాటు చేసుకున్న సాధువులపై నిఘా ఉంచాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా అంతర పంటలు మధ్యలో గంజా పంట వేయకుండా చూడాలని హార్టికల్చర్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాను ఐడి (ఇల్లీసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్)ఫ్రీగా జిల్లాను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అదే విధంగా పోలీసు సహకారంతో భవిష్యత్తులో మళ్లీ మద్యం ఉత్పాదకత ఉండకుండా కృషి చేయాలన్నారు. నంద్యాల ఎస్పీ మంద జవాలి అలోన్స్ మాట్లాడుతూ....2025వ సంవత్సరంలో ఇప్పటి వరకు 11 కేసులు నమోదు అవ్వడంతో పాటు సుమారు 17 కిలోలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా పాఠశాలల వంద మీటర్ల పరిధిలో నో స్మోకింగ్ జోన్ గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యా సంస్థలో ఈగల్, శక్తి టీమ్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మత్తు పదార్థాల

నివారణ కోసం 1972 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఔషధ దుకాణాలు ప్రిస్క్రిప్షన్ లేకుండా పెయిన్ కిల్లర్స్ విక్రయించకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు నివేదించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ మత్తు పదార్థాల వినియోగిస్తే, సరఫరా చేస్తే అందుకు అమలు చేసే శిక్షలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్స్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# గిరి బలిజ నుంచి బలిజ పదాన్ని తీసేయాలి.

**జీవో నెంబర్ 5 ను రద్దు చేయాలి ... బలిజ సంఘీయుల డిమాండ్.**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దొమ్మరి కులం మార్పులో (గిరి బలిజ) బలిజ అని చేర్చడం ఒప్పుకోము.**



రుద్రవరం.పల్లె వెలుగు : రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులస్తులైన దొమ్మర కులాన్ని గిరి బలిజగ జీవో. నెంబర్ 5 విడుదల చేస్తూ బలిజ కులాన్ని కించపరిచేలా చేర్చడం ఎంతవరకు కరెక్ట్ అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆ యొక్క జీవోను వెంటనే రద్దు చేయాలని కోరుతూ బలిజ సంఘం నాయకులు పోల గురుమూర్తి ఆధ్వర్యంలో రుద్రవరం మండల కేంద్రంలోని బలిజపేట నుండి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో డి.అల్రౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా బలిజ సంఘం నాయకులు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి ముఖ్యపాత్ర పోషించినటువంటి బలిజల మనోభావాలు దెబ్బ తినేలాగా ఉన్న జీవోను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పునరాలోచించుకోవాలని తెలియజేశారు. ఇచ్చినటువంటి జీవోను వెంటనే రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున రాష్ట వ్యాప్తంగా నిరసన ఉద్యమాన్ని చేపడతామని తెలియజేశార్ను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు కొల్లం పుల్లయ్య, కోరే సంజీవరాయుడు, ఏరువా కృష?మూర్తి, ఆలమూరు చెరువు ప్రెసిడెంట్ పత్తి బ్రహ్మయ్య, బండల శ్రీను, రచంశెట్టి వెంకటసుబ్బయ్య, గాంతి సురేష్, వృద్ధిరెడ్డి నరసింహ, కేసి నరసింహులు, అన్నదాత ఓబులయ్య, వరద దస్తగిరి, పోల్క కిట్టు, పొల్క వెంకటరమణ, పోల్కా మురళి, గండికోట బుడ్డన్న, గండికోట పెద్ద గురప్ప, తుమ్మల కృష?మూర్తి, నరసింహుడు, టీ కొట్టాల మోహన్, శెట్టి పెద్దన్న, గూడూరు తిరుపతయ్య, పోలాస జయన్న, డిష్ వెంకటేశ్వర్లు, మొలక డాక్టర్ గురుస్వామి, నాగరాజు, ఈశ్వరయ్య, గోవిందు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సుల వల్ల కలిగే ఇబ్బందులను అరికట్టాలి-ఏఐవైఎఫ్.

**ఆర్టీసీ బస్సులను ప్రజలకు అనుకూలంగా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి.**

**ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో జిల్లా కలెక్టర్ కి ఆర్టిసి డిపో ఆర్ఎం కి ఫిర్యాదు చేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.**




పల్లె వెలుగు నంద్యాల. ఉచిత బస్సుల వల్ల కలిగే ఇబ్బందులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ మరియు డిపో ఆర్ఎం కి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగ రాముడు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందరరేగా ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమేనని, ఉచిత బస్సు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు పడే ఇబ్బందులను ఆర్టీసీ డిపో వాళ్లు అర్థం చేసుకోవాలని వారన్నారు. బస్సుల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల ఉదయం సాయంత్రం వివిధ రకాల వృత్తులు చేసుకునేటువంటి కార్మికులు, వివిధ రకాల ఉద్యోగాలు చేసుకునేటువంటి ఉద్యోగస్తులు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉచితం బస్సులను ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి బస్సుల సంఖ్య తగ్గి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. ఆర్టీసీ డిపో వాళ్లు ఉచిత బస్ పై ఏర్పాటు వల్ల ప్రజలకు కలిగేటువంటి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని బస్సుల సంఖ్యను పెంచాలని వారు ఈరోజు ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో జరిగినటువంటి కార్యక్రమంలో ఆర్టీసీ డిపో కి ఫిర్యాదు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయక్ రమణ శంకర్ సాయి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ గుండె దినోత్సవ ర్యాలీ ప్రారంభించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్.







**ఇండస్ హార్ట్ ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో "గుండె రక్షణ కోసం నడక", ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహణ.**

**మితాహారం, క్రమం తప్పని వ్యాయామం, పొగాకు దూరంగా ఉండటం గుండెకు రక్షణ కల్పిస్తుంది: ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్.**

పల్లె వెలుగు నంద్యాల. సోమవారం ప్రపంచ గుండె దినోత్సవ సందరరేగా ఇండస్ హార్ట్ ఆసుపత్రి, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో "గుండ రక్షణ కోసం నడక" ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ మితాహారం, తగినంత వ్యాయామం, పొగ తాగడం వంటి ఇతరులవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండెను పది కాలాలపాటు పదిలంగా రక్షించుకోవచ్చు అని అన్నారు.

ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష?, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు మాట్లాడుతూ ప్రజల అవగాహన కోసం ఐఎంఏ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాధుల పట్ల తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి ర్యాలీలు,సదస్సులు ఆయా జబ్బుల ప్రత్యేక రోజులలో నిర్వహిస్తూ ఉన్నామన్నారు. ఇండస్ ఆసుపత్రి గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ జహంగీర్,డాక్టర్ మురళీకృష?,గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కోటి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థూలకాయం రాకుండా చూసుకోవడం ద్వారా, షుగరు బీపీ వంటి జబ్బులు ఉన్నవారు సరైన చికిత్స తీసుకుంటూ నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా, నిత్యం క్రమం తప్పకుండా నడక తదితర వ్యాయామాలు చేయడం ద్వారా, పొగాకు దూరంగా ఉండటం ద్వారా గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు అన్నారు. ఛాతీ లో నొప్పి, ఒళ్లంతా చెమటలు పట్టడం,ఛాతీ నొప్పి భుజానికి, వెనుకకు, దవడకు పాకినట్లు ఉండడం వంటి లక్షణాలు కనిపించినప్పుడు అజాగ్రత్త చేయరాదన్నారు. ఎటువంటి శ్రమ, మెట్లు ఎక్కడం, ఎక్కువ దూరం నడవడం లాంటివి చేయకుండా వెంటనే ఈసీజీ తీసి ఇతర పరీక్షలు చేసి అది గుండె పోటా కాదా అని నిర్ధారణ చేసే ఆసుపత్రుల దగ్గరికి వెళ్లడం ఎంతో అవసరం అన్నారు. గుండెపోటు వచ్చిన సమయంలో మొదటి గంట చాలా కీలకమన్నారు. ఆ సమయంలో సరైన చికిత్స చేస్తే ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చు అన్నారు. ఒకసారి గుండెపోటు వచ్చిన వారు యాంజియోగ్రామ్ పరీక్ష చేయించుకుని గుండె రక్తనాళాలు మూసుకుపోయి ఉన్నాయా లేదా చూసుకుని అవసరం అయితే యాంజియో ప్లాస్టి, లేదా ఎక్కువ నాళాలు మూసుకుపోతే బైపాస్ ఆపరేషన్ చేయించుకోవలసి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలో ఈ చికిత్సలను పొందుపరిచారని అన్నారు. ఇండస్ ఆసుపత్రి నుండి ప్రారంభమైన "గుండె రక్షణ కోసం నడక " ర్యాలీ సంజీవనగర్ గేట్ వరకు కొనసాగింది. పెద్ద ఎత్తున వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది గుండె రక్షణకు సంబంధించిన స్లోగన్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఎస్ పి ఎం.జావలి ఆలోన్స్ ఐపీఎస్ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, టూ టౌన్ సిఐ అస్రార్ భాష, వన్ టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ హరినాథ రెడ్డి, డాక్టర్ విజయబాబు, డాక్టర్ వివేకానంద రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ శ్రావణి, డాక్టర్ షర్మిల, డాక్టర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరి విన్సెంట్ జోయల్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల టౌన్ 36 వార్డు లో గల 99 బూత్ కి ఇంచార్జి ఐన కల్లూరి సునీల్ కుమార్ కుమారుడు కల్లూరి విన్సెంట్ జోయల్ పుట్టినరోజు వేడుకలు నంద్యాల టీడీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని కేక్ కట్ చేయించారు . ఈ కార్యక్రమంలో 36 వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ , టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి , కల్లూరి అరుణ కుమారి , దేవన్ష్, రవి కుమార్ , వినోద్ బాబు , బుగ్గ రాముడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురైన యువకుడు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబరు 29 : బండి ఆత్మకూరులో ఓ యువకుడు విద్యుత్ ఘాతానికి గురై ఆస్పత్రి పాలయ్యాడు. సోమవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పశువులపాకకు అనకల లక్ష్మి కాంతరెడ్డి(28) అనే యువకుడు వెళ్లడం జరిగింది. అయితే అక్కడ కింద పడి ఉన్న సర్వీస్ వైరును లక్ష్మీ కాంత రెడ్డి గుర్తించలేదు. అప్పటికే జోరుగా వర్షం కురుస్తూ ఉండటంతో తెగిపడిన కరెంటు వైరు పై కాలు పెట్టాడు. దీంతో లక్ష్మీకాంతరెడ్డి అక్కడికక్కడే విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయాడు. ఈ విషయాన్ని కొందరు స్థానికులు గుర్తించి గట్టిగా కేకలు వేసి లక్ష్మీకాంతరెడ్డి రక్షించే ప్రయత్నం చేశారు. వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం లక్ష్మీకాంతరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు

# సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన వాసవీ మాత.

రుద్రవరం.పల్లె వెలుగు : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రుద్రవరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో 8 రోజు, సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విద్య, జ్ఞానం, కళలకు అధిదేవతగా కొలవబడే సరస్వతీ దేవి రూపంలో అమ్మవారిని అలంకరించడంతో దేవాలయం శోభాయమానంగా మారింది. అమ్మవారిని సుందరమైన పూలమాలతో అలంకరించి, ఆమె చేతిలో జ్ఞానానికి ప్రతీకలైన పెన్ను మరియు పుస్తకం ఉంచారు. ఈ ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ రోజు పూజా దాతలుగా రామడుగు వెంకటేశ్వర్లు మరియు వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ చోళవేటి సూర్యనారాయణ, కోశాధికారి పెరుమాళ్ళ నరసింహయ్య, కార్యదర్శి పాలూరు సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రుద్రవరం మరియు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు తరలివచ్చి, జ్ఞాన స్వరూపిణియైన శ్రీ సరస్వతీ దేవి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని, ఆమె ఆశీస్సులు పొందారు. భక్తులందరికీ దేవస్థానం తరపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ సరస్వతీ దేవిని తెలుపు రంగులో ఉండేలా అలంకరించడం ఆనవాయితి. ఈ తెలుపు రంగు సత్యం, జ్ఞానం మరియు స్వఛతేకు చిహ్నం. ఆమె నాలుగు చేతులలో వీణ, జపమాల, వేదాలు లేదా పుస్తకం మరియు పద్మం ఉంటాయి. ఈ రూపం అజ్ఞానాన్ని దూరం చేసి, విద్యను, జ్ఞానాన్ని అందిస్తుందని భక్తుల నమ్మకం. ఈ రోజు దర్శనం వల్ల విద్యార్థులకు, జ్ఞానాన్ని కోరుకునే వారికి ప్రత్యేకమైన అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.



# జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి అక్టోబర్ 1న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ, రూ.97.40 కోట్లు విడుదల

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



బీమవరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 29 జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ అక్టోబర్ 1న చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. సెప్టెంబర్ 30న పండుగ సెలవు దినం అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్ల మొత్తాలను బ్యాంకుల నుండి డ్రా చేసి సిద్ధం చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 1న పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, సంబంధిత సిబ్బంది అక్టోబర్ 1 ఉదయం నుండి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా 24 రకాల పింఛన్లకు సంబంధించి 2,26,127 మంది లబ్ధిదారులకు రూ.97,40,46,500 మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

# దేవరగట్టు ఉత్సవాలు సాంప్రదాయంగా జరుపుకోవాలి.

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు - ఎస్సై దిలీప్ కుమార్**



హొళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్29 అక్టోబర్ రెండో తేదీన జరగబోవు దేవరగట్టు శ్రీ మాళ సహిత మాళ మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై దిలీప్ కుమార్ అన్నారు. సోమవారం నెలకి గ్రామంలో అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నిజాముద్దీన్, ఎంపీడీవో విజయ లలిత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్రల సమరంలో హింసాత్మక ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాటు చేయడం జరిగింది. బన్నీ ఉత్సవం రోజు జైత్రయాత్రలో ఎటువంటి గొడవలుకు పాల్పడకుండా, అల్లర్లు చేయకుండా, తాగి బన్నీ ఉత్సవంలో పాల్గొనకూడదని తెలియజేసి, బన్నీ ఉత్సవాన్ని సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా జరుపుకోవాలని ఎవరైనా మద్యం,నాటు సారా అమ్మిన మా దృష్టికి తెలియజేయాలని అన్నారు తెలియజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి: నగరపాలక సంస్థకు 29 అర్జీలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: నగరంలోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ నగరపాలక సంస్థ అధికారులకు సోమవారం 29 అర్జీలు సమర్పించారు. స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ఈ అర్జీలను స్వీకరించారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీటిలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 26 అర్జీలు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి.

**ప్రధాన డిమాండ్లు** ప్రజలు సమర్పించిన అర్జీలలో ముఖ్యమైన కొన్ని డిమాండ్లు ఇలా ఉన్నాయి: శ్రీరామ్‌నగర్, మద్దూర్నగర్ ప్రాంతాల్లోని మాన్‌హోల్స్‌పై వెంటనే మూతలు ఏర్పాటు చేయాలని స్థానికులు ఆర్. నరసింహులు ఫిర్యాదు చేశారు. కార్మ్యార్ష్‌నగర్, జనార్ధన్‌రావు నగర ప్రాంతాల్లో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని సీపీఐ ప్రతినిధులు డి. నల్లన్న, రామక ృష?, శ్రీనివాసరావు విన్నవించారు. 35వ వార్డు శివప్పనగర్ నందు సీసీ రహదారి నిర్మించాలని స్థానికులు టి. మధన్, రజిని, రాముడు కోరారు. 19వ వార్డు సరస్వతినగర్ నందు ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని స్థానికులు బి. ఆనందరావు ఫిర్యాదు చేశారు. 34వ వార్డు మహావీర్ కాలనీ పార్కును అభివ ృద్ధి చేయాలని నారాయణరెడ్డి, జంబులయ్య అర్జీ ఇచ్చారు. స్టాంటన్‌పురం శ్రీనివాసకాలనీలో తమ కాలనీ రహదారిపై అనధికార లేఅవుట్ వేసి, గ్రావెల్ ఎత్తు తగ్గించడం వల్ల ఇబ్బందిగా మారిందని, వెంటనే రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని రియాజ్, అమీర్, రాముడు, దాదావలి, భాస్కర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి, ఇన్‌ఛార్జి ఎస్ఈ శేషసాయి, ఆర్ఓలు జునైద్, స్వర?లత, వాజిద్, హార్టికల్చర్ ఏడీ విజయలక్ష్మి, డీసీపీ వెంకటరమణ, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

# భూ రీ సర్వే ప్రాజెక్ట్ కు రైతులు సహకరించాలి




**మహానంది, పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వే ప్రాజెక్టుకు రైతులు సహకరించాలని నంద్యాల కేసీకెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి కోరారు. సోమవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని రామాలయంలో తహసీల్దార్ పీ. రమాదేవి ఆధ్వర్యంలో రైతులకు భూ రీ సర్వేపై సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ.. బుక్కాపురం గ్రామరెవెన్యూ పరిధిలో 5,078 ఎకరాల పట్టా భూములు, 278 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగిందన్నారు. ఒక్కో బ ృందం రోజుకు 25 ఎకరాలను కొలతల ప్రకారం రోజుకు 75 ఎకరాలను సర్వేచేయడం జరుగుతుందన్నారు. ఏరోజు పొలాలకు కొలతలు వేస్తారో ముందుగానే రైతులకు సమాచారం ఇస్తామన్నారు. సర్వేయర్లు పొలాల వద్దకు వచ్చినప్పుడు ఆయా రైతులు తమ పట్టాపొలాల డాక్యుమెంట్లు, సంబంధిత ధ ృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కందులు వరలక్ష్మి, వీఆర్వోలు అక్బర్, సురేంద్రనాథరెడ్డి, టీడీపీ నాయకులు మారెడ్డి జయరాం, సుబ్రహ్మణ్యం, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి, కాకర్ల శివ, రాముడు గౌడ్, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, పాశం శ్రీనివాసులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



**సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 29** సి బెళగల్ మండలం లోని పోలకల్ గ్రామం లో సోమవారం స్థానిక రేషన్ షాప్ నందు క్యూఆర్ కోడ్ కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఇంతకు ముందు ఉన్న రేషన్ కార్డులు స్థానంలో ప్రభుత్వం స్మార్ట్ కార్డులు పంపిణీ ప్రారంభించింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, సొసైటీ చైర్మన్ తిమ్మప్ప, టిడిపి నాయకుడు అమర్ వీఆర్వో తిమ్మన్న, మహిళా పోలీస్ వైష?వి, డీలర్లు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు ప్రతి అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడకూడదని రాష్ట మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి

### రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామాకోటేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి స్పష్టం చేశారు



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 29** నందవరం మండల కేంద్రంలోని పార్టీ కన్వీనర్ జె. శివారెడ్డి స్వగ ృహంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్యాయానికి గురవుతున్న కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రసంగించిన వారు, గత 15 నెలలుగా ప్రభుత్వం మరియు వ్యతిరేక రాజకీయ శక్తుల దాడులు, అక్రమ కేసుల నమోదు, పోలీస్ స్టేషన్లలోనే కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం, సోషల్ మీడియాలో వ్యతిరేక అభిప్రాయాలను నిషేధించడం, తప్పుడు కేసుల ద్వారా దౌర్జన్యానికి పాల్పడడం వంటి పరిణామాలను తీవ్రంగా విమర్శించారు. "ఈ డిజిటల్ బుక్ ద్వారా ఈ వివరాలను ప్రజలకు చేరవేయడం మాత్రమే కాక, కార్యకర్తలకు ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని అందించడమే ముఖ్యమైన లక్ష్యం" అని వారు వెల్లడించారు. వీరు అన్నారు, "లోకేష్ యువగళం పాదయాత్రలో క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులకే పదవులు ఇచ్చే విధానం కొనసాగుతోంది. నేటి కూటమి ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడుస్తుంది. ఇది రాజ్యాంగనిరాకరణ మరియు రాజకీయ న్యాయసూత్రాల మరీదైన లంఘన. ఈ పరిస్థితికి వ్యతిరేకంగా మనం నిలవాలి. మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రజల సంక్షేమం కోసం మొదటి రోజు నుంచే పోరాటం చేస్తున్నారని, గత ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకు 40 శాతం పైగా ఓట్లు వచ్చినప్పటికీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా నిరాకరించడం రాజకీయ న్యాయాన్ని ధిక్కరించే చర్య అని పేర్కొన్నారు. దేవాలయంలాంటి అసెంబ్లీలో నాయకుడిని "సైకో" అని పిలవడం, సినీ నటుడు చిరంజీవిపై అవినీతిపూరిత విమర్శలు చేయడం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని అన్నారు. కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలకు ఒకసారి మనోధైర్యాన్ని అందించడం, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అగ్రహార కౌంటర్ వివరాలను చేరవేయడం ముఖ్య లక్ష్యంగా నిలిచింది.

# మాతా-శిశు సంరక్షణపై దృష్టి సారించిన స్వస్తి నారి అభియాన్



**బద్వేల్, సెప్టెంబర్ 29 ( పల్లె వెలుగు)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్ నందు స్వస్తి నారి స శక్తిపరివార్ అభయాన్ ప్రోగ్రాము జరగడమైనది. ఈ కార్యక్రమమునకు స్థానిక మున్సిపల్ కమిషనర్ వి. నరసింహ రెడ్డి హాజరయ్యి పర్యవేక్షించడమైనది. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, క్యాన్సర్ స్క్రీనింగ్, పోషకాహారం స్టాలు, జాతీయ కీటక జనని వ్యాధి ప్రోగ్రామ్, టీవీ ముక్తభారత్ మొదలగు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు గర్భిణీ స్త్రీల నిపుణులు, చిన్నపిల్లల నిపుణులు, దంత సంరక్షణ వ్యాధి నిపుణులు మరియు ఇతరులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌమ్య, డాక్టర్ వెంకట సుమన్, శివలత (స్త్రీ వ్యాధుల నిపుణులు), దంత వైద్య నిపుణులు, కంటి వ్యాధి నిపుణులు పాల్గొన్నారు. బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్, సుబ్బరాయుడు (డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్), బి. వెంగయ్య (సూపర్వైజర్), వెంకటమ్మ (క్షయ వ్యాధి ముక్తభారత్ పరి ర్వేక్షకులు), కౌమర బాలికల కౌన్సిలర్, 104 ఏరియా కోఆర్డినేటర్ హరి మరియు వారి సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్లు వి. జనార్దన్ రావు, శ్రీరాములయ్య, వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎంస్, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# అవయవదానానికి ముందుకొచ్చిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మరణానంతరం కూడా మరొకరిలో జీవించాలని ఆకాంక్షిస్తూ, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సోమవారం స్వఛ్ఛందంగా అవయవ దానం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు ఆమె జీవన్‌దాన్ వెబ్‌సైట్‌లో తన పేరును నమోదు చేసుకున్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్, అడిషనల్ డీఎంఏ డాక్టర్ వెంకటేశ్వర్లు కలిసి, తన పేరును జీవన్‌దాన్ అవయవదాన పథకంలో నమోదు చేయాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు, డాక్టర్ వెంకటేశ్వర్లు అప్పటికప్పుడే ఆన్‌లైన్‌లో జీవన్‌దాన్ ప్లెడ్జ్ తీసుకున్నారు. స్వఛ్ఛందంగా అవయవదానానికి ముందుకు రావడం పట్ల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే చరితారెడ్డిని అభినందించారు. అనంతరం, అవయవ దానానికి సంబంధించిన సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసి పత్రాన్ని ఎమ్మెల్యేకి అందజేశారు. మరణానంతరం అవయవ దానం చేయడం ద్వారా మరొకరికి జీవించగలిగే అవకాశం దక్కుతుందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాం: తహసిల్దార్ వెంకటలక్ష్మి

**పల్లెవెలుగు సెప్టెంబర్ 29** ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని ప్రతి దరఖాస్తును నిరి?త సమయంలో నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. సంగాల గ్రామానికి చెందిన బెస్త శివకుమార్ , కొత్తకోట గ్రామానికి చెందిన కురువ భాస్కర్, ఇనగండ్ల గ్రామానికి చెందిన బోయ బడేసావ్ తమ పొలాలు రీ సర్వే చేయాలని దరఖాస్తులు వచ్చాయని, అలాగే కంబదహాల్ గ్రామానికి చెందిన కురువ శేఖర్ తమ పొలానికి దారి కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఏపీఓ రామన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ టీచర్ గా అవార్డు అందుకున్న

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 29** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా డి సి ఓ కి బెస్ట్ టీచర్ గా అవార్డు అందుకున్నందుకు నేడు కర్నూల్ డి సి ఓ ఆఫీస్ నందు జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సప్పోగు ప్రశాంత్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం అందజేసి ఈ సందర్భంగా జై భీమ్ %వీ?రా% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం స్థాపించినప్పటి నుంచి నేటివరకు 2365 అంబేద్కర్ చిత్రపటాలుఅందజేసి రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా దేవుళ్ళ ఫోటోలతో సమానంగా ప్రతి ఇంటికి అంబేద్కర్ చిత్రపటాలు అందజేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు వాదం సోమన్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు పోలకల్ సత్యరాజు రంగస్వామి చిన్నటేకూరు ప్రిన్సిపల్ చిన్నటేకూరు అంబేద్కర్ గురుకుల పాఠశాల ఫిజిక్స్ లెక్చరర్ ప్రత్యూష మేడం తదితరులు పాల్గొన్నారు.



# మహిళల కోసం మెగా హెల్త్ క్యాంప్: 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్'లో సేవలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) కార్యక్రమంలో భాగంగా సోమవారం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చరితారెడ్డి మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు రెండు వారాల పాటు ఈ "స్వస్త్ నారి సశక్త్ అభియాన్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. **శిబిరాలలో అందిస్తున్న ప్రధాన సేవలు:** ఈ ప్రత్యేక వైద్య శిబిరాలలో మహిళలు, బాలికల ఆరోగ్యం కోసం విస్త ృత సేవలు అందిస్తున్నారు: గుండె జబ్బులు, మధుమేహం (డయాబెటిస్), నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్సలు, రెఫరల్ సేవలు అందించడం. మహిళలు, కిశోర బాలికలలో రక్తహీనతను గుర్తించి చికిత్స అందించడం. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి, పోషకాహారం ఆవశ్యకత, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సిలింగ్ ఇవ్వడం. యుక్త వయస్సు బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, రక్తహీనత ఉన్న వారికి చికిత్స అందించడం. గర్భిణీలకు ఎంసీపీ కార్డులు అందజేయడం పిల్లలలో సికిల్ సెల్ అనీమియాను గుర్తించి చికిత్స అందించడం. పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం యుక్త వయస్సు బాలికలు, మహిళలకు బహిష్టు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం. రక్తదాన శిబిరాలు నిర్వహించడం. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం. ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం. అనంతరం, ఎమ్మెల్యే చరితారెడ్డి క్యాంపులో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ సర్జరీ డాక్టర్ మాధవీలత, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శాంతికళ, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు రామాంజనేయులు, డాక్టర్ నాగప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.




# ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:** గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఆన్లైన్ బయోమెట్రిక్ ద్వారా ఒంటిమిట్ట గ్రామంలో మాడ వీధి, దిగువ వీధి, హరిజనవాడ ,జండా మాను వీధి పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఇంటింటా తిరుగుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం అయినది ఈ కార్యక్రమంలో డీలర్ వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

# ఎసిబి కీ చిక్కిన ఆర్ అండ్ బి ఎ ఈ దస్తగిరి

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టంబర్ 29, పల్లె వెలుగు** ఆళ్లగడ్డ రహదారులు భవనాలు శాఖ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న దూదేకుల దస్తగిరి ని సోమవారం జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ ఆప్టిక్ ఫైబర్ కేబుల్ కు సంబంధించిన వర్క్ చేసుకునేందుకు గాను కాంట్రాక్టర్ నుండి ఏఈ దస్తగిరి 55 వేలు లంచం డిమాండ్ చేశారన్నారు. బాధితుడు రమేష్ మొదట 40 వేలు నగదు ఇవ్వడం జరిగిందని, మరో 15 వేల కోసం ఏ ఈ దస్తగిరి డిమాండ్ చేయగా లంచం ఇచ్చేందుకు ఇష్టం లేక తమకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు తాము, తమ సిబ్బంది దాడులు నిర్వహించి దస్తగిరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేశామని డీఎస్పీ సోమన్న తెలిపారు.



# పోక్సో, జేజే యాక్ట్‌లపై అవగాహన






**బాలికలపై లైంగిక వేధింపులు సహించం**
**బాలికలకు రక్షణగా పోక్సో: సీఐ విజయలక్ష్మిబీ సూర్తిగా గురుగోవింద్ సింగ్: డీసీపీఓ శారద**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా బాలల పరిరక్షణ విభాగం (%ఐజూఖ%) మరియు శక్తి టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు నగరంలోని స్థానిక వ్యాస్ ఆడిటోరియంలో పోక్సో (%ూూజూూ%) చట్టం, జువైనల్ జస్టిస్ (%జీజీ%) చట్టం మరియు వీర్ బాల్ దివాస్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా శక్తి టీమ్ సీఐ విజయలక్ష్మి మాట్లాడుతూ... బాల బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి 2012లో పోక్సో చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిపై నేరుగా పోలీస్ స్టేషన్‌లో కాకుండా, ఆన్‌లైన్ ద్వారా 'ఈ-బాక్స్' ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుందని వివరించారు. పోలీస్ స్టేషన్లలో, కోర్టులలో కూడా పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కలిగించడానికి ఈ పోక్సో చట్టం ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. బాలికలపై వెకిలి చేష్టలు, అసభ్యకరమైన పదాలు, కామెంట్లు చేసినా కూడా వారిపై పోక్సో యాక్ట్ నమోదు చేయవచ్చని హెచ్చరించారు. ముఖ్యంగా, తమపై జరిగిన వేధింపులు చెప్పుకోలేని స్థితిలో ఉన్నప్పుడు కూడా సెక్షన్ 25 ప్రకారం మేజిస్ట్రేట్ ద్వారా బాలికల వాంగ్మూలాన్ని (స్టేట్‌మెంట్) రికార్డు చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు.

**యువత విలువలు అలవర్చుకోవాలి** అనంతరం డీసీపీఓ శారద మాట్లాడుతూ... యువతరం గురు గోవింద్ సింగ్ సూర్తిగా ధైర్యం, నిజాయితీ, విలువలు అలవర్చుకుని తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికలు ఎవరైనా నేరాలకు గురైనప్పుడు, లేదా నేరాలకు పాల్పడినప్పుడు వారిని బాలల న్యాయమండలి (%జీజీదీ%) ముందు ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. బాల బాలికలపై జరిగిన నేరాలు రుజువయ్యేంతవరకు వారిని పరిశీలన గృహాలలో (%ూఎంవతీజఝఅశీఅ ఎశీఎవం%) ఉంచుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సిబ్బంది, ఎల్‌సీపీఓ శ్రీలక్ష్మి, ఓఆర్‌డబ్ల్యు రంగమ్మ, ఓఎస్సీ (వన్ స్టాప్ సెంటర్) సిబ్బంది మేరీస్వర?లత, జోష?, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం,,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 29,** ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప కూడలి నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చిత్రపటానికి మాల బేగరుల సంఘ నాయకులు మాల రంగయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం మాల రంగయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాల బేగరులు శ్మశానంలో గుంతలు తవ్వుతున్న తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని కోరామన్నారు. ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాల బేగరుల సమస్యలను ప్రస్తావించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందుకుగాను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి మా మాల బేగరుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కోశాధికారి మాల విజయలక్ష్మి, మాల బేగరులు, తదితరులు పాల్గొన్నారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో ఆర్ జె సి పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో తిరుపతి ఆర్ జె సీ దేవదాయ ధర్మదాయ శాఖ మల్టీజోన్ -2 ఎస్ .ఎస్ .చంద్రశేఖర్ ఆజాద్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. సోమవారం వీరికి ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారికి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలన్నిటికీ నష్టపరిహారం ఇవ్వాలనీ,,,,**
**వ్యవసాయ శాఖ కార్యాలయం ధర్నా సి.పి.ఐ, ఏఐకేఎస్**




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 29** జిల్లాలో అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఖరీఫ్ సీజన్ లో వేసిన అన్ని రకాల పంటలకు నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శిజి. రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కెసి. జబ్బర్ తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ మీదుగా పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టి అనంతరం వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నానీ ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కే.సి. జబ్బర్ పాల్గొని మాట్లాడుతూఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు రావడంతో రైతులు జిల్లాలో విస్తారంగా వివిధ రకాల పంటలను లక్షలాది ఎకరాల్లో సాగు చేశారని, పంటలు ఆశాజనకముగా ఉన్న సమయంలో 2 నెలల నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున పూర్తిగా ఈ ఖరీఫ్ లో వేసినటువంటి అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయి, ముఖ్యంగా ఉల్లి, మిరప, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, సద్ద, కంది, ఆముదం, తదితర పంటలన్నియు ఎడతెరిపిలేని వర్షాల వల్ల పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోవడం జరిగిందనీ వారు తెలిపారు. గత నాలుగైదు సంవత్సరాల నుండి జిల్లాలో అతివృష్టి, అనావృష్టితో పంటలు పండక, పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరమైనా సరైన పంటలు వచ్చి అప్పులు తీరుతాయని ఆశతో వేలకు వేలు అధిక వడ్డీలకు తెచ్చి సరైన పంటలు వచ్చి అప్పులు తీరుతాయని ఆశించిన తరుణంలో అతివృష్టితో చేతికొచ్చిన పంటలన్నీ కళ్ళ ఎదుట నాశనమై రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని, జిల్లా స్థాయి రెవిన్యూ, వ్యవసాయ అధికారులు పరిశీలించిన పాపాన పోలేదు. తక్షణమే జిల్లా ప్రజా ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయిలో పర్యటించి వంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు ఉల్లి టమోటా, మిరప పత్తి పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు, మిగతా పంటలకు 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని, అదేవిధంగా బ్యాంకుల్లో రైతులు తీసుకున్నటువంటి అన్ని రకాల రైతు రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ కు అందజేశారు ఈ కార్యక్రమంలోని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి నాయుడు, సిపిఐ గోనెగండ్ల మండల కార్యదర్శి శ్రీ రాములు, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు మాలిక్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు బీజీ విరుపాక్షి, విజయేంద్ర, ఖజా, బీపీ వెంకటేష్, ఇస్మాయిల్, మల్లికార్జున గౌడ్, నరసింహులు, రఫీక్, షరీఫ్, హనుమంతు, రాము, నరసింహారెడ్డి, అబ్దుల్లా, నాగరాజు, దస్తగిరి వెంకటేష్, సుంకన్న, ఎల్లప్ప, రాఘవేంద్ర, నభిసాబ్, నరసప్ప, ప్రసాద్, శేఖర్, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

**సేవలు అభినందనీయం: డాక్టర్ చిట్టి నరసమ్మ**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రీజనల్ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయమని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ కొనియాడారు. సోమవారం రీజనల్ కంటి ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌లు, సిబ్బంది డాక్టర్ వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ, డాక్టర్ వెంకటేశ్వర్లు సూపరింటెండెంట్‌గా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి రీజనల్ ఐ హాస్పిటల్‌కు మంచి పేరు తెచ్చారని ప్రశంసించారు. ఆయన చేసిన సేవలు, బోధన వల్ల ఎంతో మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారని కొనియాడారు. పదవీ విరమణ చేసిన డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... (ఇక్కడ పత్రికా ప్రకటనలో "హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సూపర్డెంట్ సేవల వల్ల వల్ల ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో వున్నారని కొనియాడారు" ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, డాక్టర్ విజయానంద్ బాబు, డాక్టర్ సింధియా శుభప్రద, డిప్యూటీ డాక్టర్ శ్రీరాములు, కాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఎస్‌వీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్‌వీ మోహన్ రెడ్డి, విజయ మనోహరి**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, కర్నూలు కొత్తపేటలోని ఎస్‌వీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, కర్నూలు ఇన్‌ఛార్జి ఎస్‌వీ మోహన్ రెడ్డి , రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వీ విజయ మనోహరి , మరియు ఎస్‌వీ జనక్షత్త రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. దేవీ నవరాత్రుల్లో అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాష, చోటు, మహేష్, రమేష్, మౌలి, మహీంద్రా, చింటూ, చరణ్, సాయి తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మహాగౌరీ దుర్గగా దర్శనమిచ్చిన శ్రీ కామేశ్వరి అమ్మవారు..





**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఆలయ అధికారులు నిర్వహిస్తున్నారు. సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ కామేశ్వరి అమ్మవారు శేష వాహనంపై మహాగౌరీ దుర్గగా దర్శనమిచ్చారు. ఆశ్వీయుజ శుద్ధ షషి',మూల నక్షత్రంలో శ్రీ కామేశ్వరీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ సరస్వతి దీక్షా అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. క్షేత్రంలో తెల్లవారుజామున శ్రీ కామేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకం, కుంకుమార్చన పూజలు, దాతలచే గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హోమం పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం ఆలయ అధికారులు ఘనంగా దాతలచే నిర్వహించారు.





## కర్నూలు కలెక్టర్ డా. ఏ సిరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం నియోజకవర్గ శాసన సభ్యురాలు (ఎమ్మెల్యే) గౌరు చరితారెడ్డి సోమవారం కర్నూలు జిల్లా కలెక్టర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఏ సిరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే చరితారెడ్డి కలెక్టర్ డా. సిరిని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, ముఖ్యంగా పాణ్యం నియోజకవర్గంలో చేపట్టాల్సిన ప్రాధాన్యతా కార్యక్రమాలపై ఈ సందర్భంగా వారు కొద్దిసేపు చర్చించినట్లు సమాచారం.

## పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే సేవింగ్ ఖాతాల గురించి ప్రజలకు తెలియజేశారు:

**ఐ పి పి బి మేనేజర్ ప్రసన్న:**






**శిరివెళ్ళ : పల్లె వెలుగు** స్థానిక పరిధిలోపోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే పథకాల ద్వారా గురించి ఐపిపిబి మేనేజర్ ప్రసన్న తెలిపారు. మండల పరిధిలోని కోటపాడు కామినేని పల్లె గ్రామాలలో సోమవారం పోస్ట్ ఆఫీస్ వారు క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ నందు లభించే సుకన్య సమృద్ధి పథకం సేవింగ్ ఖాతాలు ఆన్లైన్ సేవల గురించి ప్రజలకు వివరించారు . 15 లక్షల (ప్రమాదబీమా పథకం (ప్రధానమంత్రి) జీవన్ జ్యోతి బీమా యోజన (ప్రధాన మంత్రి )సురక్ష బీమా యోజన పి పి ఎఫ్ అకౌంట్లో గురించి తెలియజేశారు. ఎన్ పి సీ ఐ లింకు లేనివారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పొందటానికి పోస్ట్ ఆఫీస్ ఐపిపిబి అకౌంట్లు ఎలా ఉపయోగపడుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐ పి పి బి మేనేజర్ ప్రసన్న, పోస్ట్మాస్టర్ గణేష్, భాస్కర్ రావు ,పెద్దిరాజు ,లింగమూర్తి, ఖాజా మొయిద్దీన్ ,కళ్యాణి, కల్పన ,రమణ నాగేంద్ర, మురళి ,ప్రసాద్, ప్రేమ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ కోర్సులు:

**శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి:**

**శిరివెళ్ళ : పల్లె వెలుగు** ఎర్రగుంట్ల గ్రామం మండల పరిధిలోని శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో స్కిల్ హబ్ ద్వారా మూడు నెలలపాటు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. ఇంద్రావతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి యువతకు ఐటీ , డేటా అనాలిసిస్ రంగా లలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. అవకాశా లను సద్వినియోగం చేసు కోవడానికి ఈ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో రెండు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. 1వెబ్ డెవలపర్ ఇంటర్మీడియట్ లేదా అంతకు మించి చదివినవారు అర్హులు. మ2. యం ఐ యస్ డేటా అనాలిస్ట్ %--% ఇంటర్మీడియట్ లేదా అంతకుమించి చదివిన వారు అర్హులు. 2025 అక్టోబర్ 10వ తేదీ లోపు ఆసక్తిగల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసు కోవచ్చని నిర్వాహకులు తెలిపారు. రిజిస్ట్రేషన్ లింక్: 25వివరాలకు ఎం. మాధవ కృష? %--% 970130 3790 ను సంప్రదించాల న్నారు.

## సూపర్ జీఎస్టీ 2.0 తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు తెలియజేయండి. కమిషనర్ ఎన్.మౌర్య

సూపర్ జీఎస్టీ2.0 తగ్గింపు ప్రయోజనాలపై ప్రతి వినియోగదారుడికి అవగాహన కలిగేలా ప్రచారం చేయాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. తగ్గిన జీఎస్టీ ధరల అమలుపై డి.మార్ట్, తదితర షాపింగ్ మాల్స్ ను సోమవారం సాయంత్రం అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించి వినియోగదారులతో మాట్లాడారు. జీఎస్టీ 2.0 ద్వారా ఏ ఏ వస్తువులపై ఏ మేరకు తగ్గింపు వచ్చాయనే విషయాలు పరిశీలించి, ఈ ప్రయోజనాలు ప్రజలకు తెలిసేలా డిస్ప్లే చేయాలని దుకాణ యజమానులకు సూచించారు.

## ఆళ్లగడ్డతాసిల్దార్ కార్యాలయంలో ముందస్తు దుర్గాష్టమి పూజలు

ఆళ్లగడ్డ పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం మూలా నక్షత్రం, దసరా శరన్నవరాత్రుల సందర్భంగా తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేపు దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా ముందస్తుగా పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం అర్చకులు బాల చంద్రమౌళి శర్మ ఆధ్వర్యంలో కార్యాలయ రికార్డులకు పూజలు నిర్వహించారు. అనంతరం సిబ్బందికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కర్నూలు నగర అభివృద్ధిలో రవీంద్ర విద్యాసంస్థల భాగస్వామ్యం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం ముందుకు వచ్చింది. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య , చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్ , సీఈఓ జి. గోపీనాథ్ , వైస్ చైర్మన్ జి. వంశీధర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ వారిని కలిసి నగర సుందరీకరణలో మా సంస్థ తరపున ముందుండి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు టి. జి. భరత్ గారు (%×అనబర్‌తీఅవం ఖఅస ఖీశీశీస్రాతీశీఎవంంఅఅస్త్ర%) చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనుగుణంగా చేపట్టబడింది. ఇంతకుముందు రవీంద్ర విద్యాసంస్థల యాజమాన్యం మంత్రివర్యులను కలిసి ఈ ప్రణాళిక గురించి వివరించగా, ఆయన ఈ కార్యక్రమాన్ని స్వాగతించి అభినందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో, కర్నూలు నగరాన్ని కూడా వైజాగ్ వంటి మహానగరాల సరసన నిలిపే లక్ష్యంతో పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "మన కర్నూలు నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దే కృషిలో భాగస్వాములుగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. మీరు మాకు ఒక మంచి అభివృద్ధి టాస్క్ అప్పగిస్తే, దాన్ని పూర్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం," అని వారు అన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

సెప్టెంబర్ 29, 2025: ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 17వ వార్డు అశోక్ రోడ్ కు చెందిన పాదం శ్రీలత, పూదరి శ్రీనివాస్ భార్యాభర్తల తాము ఇద్దరము దివ్యాంగులమని, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ప్లాస్టరింగ్ దశలో ఉందని, మున్సిపల్ జాబితాలో ఎల్ 1 లో ఉన్నామని, తమ పరిస్థితిని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాజీపేట మండలం మల్కేపల్లి గ్రామానికి చెందిన కసాడి శ్రీనివాస్ 1993 వరకు తమ గ్రామం ఎస్.సి. రిజర్వుడ్ సర్పంచ్ గా పరిగణించబడిందని, 2001 లో కొందరి నిర్లక్ష్యం కారణంగా ఎస్.టి. రిజర్వుడ్ గా మార్చబడిందని, ప్రస్తుత ఎన్నికల నిర్వహణలో రిజర్వేషన్ మార్చగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన హరికిషన్ పాండే పట్టణంలోని యువ సంఘటన పాఠశాల సమీపంలో గల వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉందని, ఎలాంటి ప్రమాదం జరగకముందే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన కె.శ్రీనివాస్ తాను కొనుగోలు చేసిన భూమిలోనికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తి అక్రమంగా చొరబడి నిర్మాణం చేపడుతున్నాడని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పిన్న సాయితేజ తాను సాదాబైనమా ద్వారా కొనుగోలు చేసిన భూమిని క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకోగా తిరస్కరించడం జరిగిందని, ఈ విషయమై దరఖాస్తును పునరుద్ధరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది




# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి



## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 29, పల్లె వెలుగు స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక ద ృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు.

రాష్ట్ర అదనపు డి.జి.పి. మహేష్ భగవత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు తావు లేకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సి. సి. టివి పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ....** స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 9 జెడ్.పి.టి.సి., 62 ఎం.పి.టి.సి. స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 7 జెడ్.పి.టి.సి., 67 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాలలో 114 సర్పంచ్, 996 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 5 మండలాలలో



102 సర్పంచ్, 868 వార్డు సభ్యులకు, మూడవ విడతలో 4 మండలాలలో 90 సర్పంచ్, 816 వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు, 306 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటినా సద్దుల బతుకమ్మ సంబరాలు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ.

## ఆకర్షించిన చిన్నారులు.

మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 29, పల్లె వెలుగు

మంచిర్యాల నియోజకవర్గంలోని నస్పూర్ మండలంలో గల శ్రీరాంపూర్ ఆర్ కే సిక్స్ కటిక దుకాణాల సెంటర్లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలలో

తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలను, తెలంగాణ సంస్క ృతి సంప్రదాయాలకు బతుకమ్మ సంబరాలు ప్రతీకగా నిలుస్తాయనీ,తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ వేడుకలను జరుపుకుని ఆఖరున సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని, మహిళలు జరుపుకునే గొప్ప పండుగ అని స్థానిక మహిళలు తెలిపారు. భవిష్యత్‌లో కూడా బతుకమ్మ వేడుకలను ప్రతి మహిళ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ యొక్క సద్దుల బతుకమ్మ వేడుకలలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంచిర్యాల నియోజకవర్గంలోని స్థానిక మహిళలకు, ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతున్నామని శ్రీరాంపూర్ లోని ఆర్కే సిక్స్ కటిక దుకాణాల స్థానిక నాయకులు కమిటీ సభ్యులు తెలిపారు.





# దుర్గా విగ్రహాల నిమజ్జనం: అక్టోబర్ 4నే సంకల్ బాగ్ వద్ద అధికారిక ఏర్పాట్లు

## అక్టోబర్ 3న నిమజ్జనం చేసేవారు సొంతంగా ఏర్పాట్లు చేసుకోవాలి: టూ టౌన్ సీఐ పోలీసులు సూచన



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా కర్నూలు టౌన్‌లో దుర్గా విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలపై స్థానిక పోలీస్ అధికారులు స్పష్టతనిచ్చారు. తుంగభద్ర నదిలోని సంకల్ బాగ్ వద్ద అక్టోబర్ 4, 2025 (తేదీ 04-10-2025) నాడు మాత్రమే విగ్రహ నిమజ్జనం కోసం అన్ని అధికారిక ఏర్పాట్లు పూర్తయ్యాయని కర్నూలు %××% టౌన్ పోలీస్ స్థానం ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

**పోలీసుల కీలక సూచనలు**అక్టోబర్ 4 (04-10-2025) నాడు సంకల్ బాగ్ వద్ద తుంగభద్ర నదిలో నిమజ్జనం చేసుకోవడానికి ప్రభుత్వ ఏర్పాట్లు అందుబాటులో ఉంటాయి. అయితే, అక్టోబర్ 3 (03-10-2025) నాడు అదే ప్రాంతంలో విగ్రహ నిమజ్జనానికి ఎలాంటి అధికారిక ఏర్పాట్లు లేవని పోలీసులు స్పష్టం చేశారు. కాబట్టి, ఒకవేళ 03-10-2025 నే విగ్రహ నిమజ్జన కార్యక్రమాలు చేసుకోవాలనుకుంటే, భక్తులు ఇతర ప్రదేశాల్లో స్వయంగా ఏర్పాట్లు చేసుకొని నిమజ్జనాన్ని నిర్వహించుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. ప్రజల భద్రత ద ృష్ట్యా, ఈ సూచనలను తప్పక పాటించాలని కోరారు. భక్తులు ఈ తేదీలను, సూచనలను ద ృష్టిలో ఉంచుకుని నిమజ్జన కార్యక్రమాలను సజావుగా నిర్వహించాలని కర్నూలు %××% టౌన్ పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# వెల్దండ కు ఎల్ఈడి వెలుగులు నింపిన.. వెంకట్ గౌడ్



వెల్దండ, సెప్టెంబర్ 29 , పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట. వెంకటయ్య గౌడ్ విశాల హ ృదయంతో రూ. 1 లక్ష రూపాయలు విలువచేసే ఎల్ఈడి వీధి దీపాలను సోమవారం వెల్దండ పంచాయతీ కార్యదర్శి గిరి సమక్షంలో అందజేశారు. గ్రామంలో వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలువురు ఆయన ద ృష్టికి తీసుకెళ్లడం తో స్పందించిన ఆయన లక్ష రూపాయలతో ఎల్ఈడి లైట్లు కొనుగోలు చేసి పంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి మాట్లాడుతూ పండుగ సమయంలో బతుకమ్మ ఆటలు ఆడుకోవడానికి ఆటంకం లేకుండా తక్కువ కరెంటు తో ఎక్కువ కాంతినిచ్చే 100 అధునాతన ఎల్ఈడి లైట్లను అందజేసిన విశాల హ ృదయం వెంకట్ గౌడ్ ది అని గ్రామ ప్రజలందరూ గర్వించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా సంజీవ్ కుమార్ యాదవ్, కొయ్యల పుల్లయ్య, ఎండి. రషీద్, తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, మండల యువ నాయకులు గుద్దేటి కిస్టాల్, దాసరి.మహేష్, మట్ట. భరత్ గౌడ్, గంగపోగు. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను ఆదుకోవాలి: తెలంగాణ రైతు సంఘం



నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 28 పల్లె వెలుగు న్యూస్ : కల్వకుర్తి మండలం గుండూర్ గ్రామంలో సోమవారం తెలంగాణ రైతు సంఘం ప్రతినిధులు పర్యటించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకా బాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పత్తి రైతులు గతంలో ఎన్నడూ లేదంతగా నష్టపోయారని అన్నారు. లక్షల రూపాయల పెట్టుబడులు రైతులు పత్తి పంట పై పెట్టి పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితిలో తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు క ృషా?రెడ్డి, రవి, జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, బి. క ృష?య్య, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనం

## అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి.. ప్రసాద్ గౌడ్



వెల్దండ సెప్టెంబర్ 29 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండలం లోని బొల్లంపల్లి గ్రామంలో ఆజాద్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శరనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. యూత్ సభ్యులు ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సత్తూరి ప్రసాద్ గౌడ్, చొప్పరి రామక ృష?, కొర్ర. శివ, ఉప్పు వెంకట్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన గావించారు అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రసాద్ గౌడ్, రామక ృష?, కొర్ర శివ, వెంకట్ రావు గార్ల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కానుగుల యాదయ్య, పోలమోని శేఖర్, యూత్ సభ్యులు రమేష్, చొప్పరి .రవి మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న వెల్దండ తహసిల్దార్



వెల్దండ,సెప్టెంబర్ 29 ,పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల కేంద్రంలో బుధవార్ పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శరనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజ కార్యక్రమానికి సోమవారం వెల్దండ మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామక ృష? తహసిల్దార్ కార్తీక్ కుమార్ ని శాలువా కప్పి సన్మానించి అమ్మవారి పటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, పూరి వజ్రా లింగం, ఉత్సవ అధ్యక్షుడు బిక్కుమాండ్ల.శ్రీనివాస్, పాలాది సంతోష్, కుమారస్వామి, ఉత్సవ ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, ఆలంపల్లి క ృష?, పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మూలానక్షత్రం నేపథ్యంలో పటిష్టమైన బందోబస్త్

## - పర్యవేక్షిస్తున్న నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 29,పల్లె వెలుగు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లను చేయడం జరిగింది. మూలా నక్షత్రం నేపథ్యంలో ఆధానంగా మరో 1400 మంది సిబ్బందితో 200 రోప్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తులలో ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ధర్శనం అయ్యేవిధంగా బందోబస్త్ ప్రణాళిక వేయడం జరిగింది.ఎనిమిదవ రోజు ఆశ్వీజ శుద్ధ సప్తమి సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకృత అమ్మవారి ధర్శనం చేసుకోవడానికి భక్తులు రాత్రి నుండే ఆదిక సంఖ్యలో విచ్చేసినారు. ఈ క్రమంలో క్యూ లైన్లు, హోల్డింగ్ ఏరియాలలోని 32 కంపార్ట్ మెంట్ లు అన్నీ పూర్తిగా భక్తులతో నిండిన అనంతరం మిగిలిన భక్తులను కార్పస్ బ్రిడ్జ్ నుండి గద్ద బొమ్మ సెంటర్ వరకు భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు రోప్ పార్టీ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అర్ధరాత్రి నుండి హోల్డింగ్ ఏరియాలను, క్యూ లైన్ లను, కార్పస్ బ్రిడ్జ్, గద్ద బొమ్మ సెంటర్ వరకు స్వయంగా పర్యవేక్షిస్తూ అక్కడ విధులు నిర్వహించే అధికారులకు మరియు సిబ్బందికి భక్తులతో సంయమనం గా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా భక్తులతో మాట్లాడుతూ... ఏమైనా అసౌకర్యం కలిగితే వెంటనే మీ దగ్గర లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ అసౌకర్యం తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా కుమ్మరిపాలెం సెంటర్ నుండి అమ్మవారి టెంపుల్ వరకు ఉన్న క్యూ లైన్లలో మరియు అక్కడ ఏర్పాటు చేసిన హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేయడం జరిగింది.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పథకాలు జోడుగుర్రాల్లా ముందుకు పరుగులు తీస్తున్నాయి.

నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలో సోమవారం గ్రామ ప్రజలు, కూటమి నాయకులతో కలసి రూ 20 లక్షలతో సిసి రహదారులను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. గ్రామస్తులు టపాసులు పేల్చి, పూలమాలలు వేసి మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు పరుగులు తీస్తున్నాయని, ప్రజా ఆశయాలు అనుగుణంగా ప్రజాపాలన విజయవంతంగా సాగుతుందన్నారు. గొల్లపల్లి గ్రామం అంటే నాకు ఎంతో ఇష్టమని గ్రామ అభివృద్ధికి, సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు. మాట ఇచ్చిన ప్రకారం డిఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, ప్రపంచ రికార్డు స్థాయిలో అపాయింట్మెంటు ఆర్డర్లు అందజేశామన్నారు. సామాజిక పింఛన్లు రూ 4 వేలు, దివ్యాంగులు పింఛన్లు రూ 6 వేలు, దీరేకాలిక వ్యాధి గ్రస్తులకు రూ 10 వేలు, మంచానికే పరిమిత మైన వారికి రూ15 వేలు చొప్పున పెన్షన్లను అందించడం కూటమిప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. అన్నాక్యాంటీన్లలో రూ 15 రూపాయిలకే మూడు పుటలూ భోజనం అందజేయడం ద్వారా రాష్ట్రంలో ప్రతి రోజూ సుమారు 2.50 లక్షలకుపైగా పేదవారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతాంగానికి ఒక సంవత్సరానికి రూ 20 వేలు పెట్టుబడి సాయంగా మొదటి విడతలో రూ 7 వేలు అందచేశామని అన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామన్నారు. మత్స్య కారులకు రూ 20 వేలు అందజేశామని, ధీపం పథకం-2 ద్వారా ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. .





## వర్షాలు వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలి ,,,,,




నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 29 సిపిఐ ఆధ్వర్యంలో అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 50,000 నష్టపరిహారం ఇవ్వాలని నందవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం నందు సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య అధ్యక్షతన చేపట్టడం జరిగినది ఈ సందరరేగా ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి లో మాట్లాడుతూ నందవరం మండలంలో అన్ని గ్రామాలలో అధిక వర్షాలు విపత్తుల వల్ల రైతుల వేసుకున్న పంటలు ప్రతి ఉల్లి మిరప ఆముదం వేరుశనగ మొక్కజొన్న సజ్జ కొర్ర తదితర పంటలు నష్ట పోవడం జరిగిందని రైతులకు ఎకరాకు 50,000 నష్టపరిహారం చెల్లించాలని కూటమి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు రైతులు మండలంలో ఎక్కువగా ప్రతి సాగు చేశారని ప్రతి పంట నీట మునిగిందని తద్వారా పగిలిన పత్తి అదేవిధంగా పత్తికాయలు పూర్తిగా చెడిపోయినవి వారికి దిగుబడులు రావు పెట్టిన పెట్టుబడి ఖర్చు దాదాపు ఎకరాకు లక్ష రూపాయల వరకు అయ్యిందని వారు తెలిపారు కావున కూటమి ప్రభుత్వం అధికారులు వెంటనే గ్రామాలలో పంటలను పరిశీలించి నందవరం మండలాన్ని కరువ మండలంగా వరద పీడిత మండలం గా ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు తెలిపారు అదేవిధంగా తరచుగా అనావృష్టి అతివృష్టి వల్ల ప్రతి సంవత్సరం తమ పంటలు నష్టపోవలసి వచ్చిందని కావున వారు బ్యాంకు లందు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేయాలని రైతులందరికీ పంటల మేము వర్తింపజేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం కార్యదర్శి శాంతప్ప సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్ తిప్పన్నా రామలింగడు తా యన్న అంజనప్ప దేవరాజ్ బసవరాజు మినల్ల వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## మహానంది పుణ్యక్షేత్రంలో ఆర్జెసి పూజలు



మహానంది, సెప్టెంబర్ 29 పల్లె వెలుగు:- మహానంది పుణ్యక్షేత్రంలో తిరుపతి ఆర్జెసీ దేవదాయ ధర్మదాయ శాఖ మల్టీజోన్ -2 ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.సోమవారం వీరికి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు.పూజలు అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేదపండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.


## అభివృద్ధి సమస్యల పై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా



ప్రొద్దుటూరు: సెప్టెంబర్ 29 పల్లె వెలుగు ఎమ్మెల్యే చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం ప్రజలకు అసహనాన్ని కలిగించిందని ఇరాన్ అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రధానంగా ఎరువు, పోలీసుల వ్యవహారాలపై మాత్రమే స్పందిస్తున్నారని, ప్రొద్దుటూరులో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు పూర్తవుతున్నప్పటికీ పరిస్థితులు మారలేదని ప్రజలు విమర్శిస్తున్నారని ఇరాన్ భాష తెలిపారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలను వినడం, ప్రభుత్వాన్ని నిలదీసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం ముఖ్యమని ఆయన డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరులోని నీటి పైపు లైన్ శిథిలావస్థకు చేరి, నీరు కలుషితం అవుతున్న సమస్యపై ఇరాన్ భాష తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత వైసీపీ కౌన్సిలర్లు ఇప్పుడు టీడీపీ లో ఉన్నా, వారు అసాంఘిక కార్యకలాపాలను ఆపారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదనంగా, గత ప్రభుత్వంలో ఆగిపోయిన 'జగన్ అన్న ఇళ్లు' అంశంపై ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదని కూడా విమర్శించారు.ఇక పోలీసులు అర్ధరాత్రి కూడా విధులు నిర్వహిస్తూ, మద్యం వ్యాపారులను కట్టడి చేయడం, 2 టౌన్ సిఐ సదా శివయ్య చర్యలు ప్రజల్లో ప్రశంసలు పొందుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే పోలీసుల పనిని గౌరవించి, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఇరాన్ భాష కోరారు. అలాగే అభివృద్ధి ఆలస్యం, అసాంఘిక కార్యకలాపాలపై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రజలు నాయకులను తమ సమస్యలు ప్రశ్నించకపోతే, అభివృద్ధి ఆలస్యం జరుగుతుందని ఇరాన్ భాష అన్నారు.

## ములుగు డిప్యూటీ కలెక్టర్‌గా కుశీల్ వంశీ విధుల్లో చేరిక

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు జాయినింగ్ రిపోర్ట్



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 29( పల్లె వెలుగు డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన కొత్తపల్లి కుశీల్ వంశీ సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందరరేగా ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన కొత్తపల్లి కుశీల్ వంశీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగాపనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం తల్లి, తండ్రి బంధు మిత్రులతోసమావేశమయ్యారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేడర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గానియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందరరేగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగితెసులుకున్నారు.ఉద్యోగ సాధనలో ప్రోత్సాహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే బీవీ చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 29,పల్లె వెలుగు పట్టణంలో సోమప్ప కూడలి నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చిత్రపటానికి మాల బేగరుల సంఘ నాయకులు మాల రంగయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం మాల రంగయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాల బేగరులు శ్మశానంలో గుంతలు తవ్వుతున్న తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డిని కోరామన్నారు.ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాల బేగరుల సమస్యలను ప్రస్తావించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అందుకుగాను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డికి మా మాల బేగరుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందరరేగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి కోశాధికారి మాల విజయలక్ష్మి,మాల బేగరులు,తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల కారణంగా పంటల పరిస్థితి పరిశీలన. ఎం,ఎ,ఓ, స్వాతి.



వెలుగోడు, సెప్టెంబర్ 29: ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పంటల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించేందుకు వెలుగోడు మండలంలో ఒక క్షేత్ర పర్యటన నిర్వహించబడింది. ఎంఈ ఓ స్వాతి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వర్షాల గురించి సమీక్షించి పంటల నిర్వహణకు అవసరమైన సాంకేతిక సూచనలు అందజేయడం జరిగింది. అధిక వర్షాల కారణంగా వరి పంటలో ఆకు ఎండు తెగులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ తెగులు మరింతగా పెరగకుండా నియంత్రించేందుకు రైతులకు ప్లాంటొమైసిన్ ఏ 200 గ్రాములు మరియు కాపర్ హైడ్రాక్సైడ్ ఏ 400 గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ సూచించారు.అలాగే, వర్షాల కారణంగా నీరు నిలిచిపోయిన ప్రాంతాల కాలువల ద్వారా అధిక నీటిని బయటకు పంపించి, పోషక యాజమాన్యంలో భాగంగా 19:19:19 మందు నీ లీటరు నీటికి 5 నుండి 10 గ్రామాలు పిచికారీ చేయడానికి సూచనలు ఇచ్చారు. మరియు పంట నమోదు కోసం రైతులు అందరూ 30.09.2025 నాటికి తమ పంటలను నమోదు చేసుకోవాలని చివరి తేదీగా ప్రత్యేకంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ



సిద్ధవటం పల్లె వెలుగు సెప్టెంబర్ 29 అధికార కూటమి ప్రభుత్వ వలన ఇబ్బంది పడుతున్న వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలకు ఎవరైతే అధికారం అడ్డం పెట్టుకొని అక్రమాలు చేస్తున్నారో వారిని చట్టపరంగా న్యాయపూర్వక పోరాటం చేసేందుకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి,పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ సిద్ధవటం మండలం భాకరాపేట మూడు రోడ్ల కూడలిలో వైయస్సార్ విగ్రహం దగ్గర సిద్ధవటం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సింగం నీలకంఠారెడ్డి ఆధ్వర్యం లో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ డిజిటల్ బుక్ ని రెండు మార్గాల్లో వినియోగించవచ్చని ,ఐ వి ఆర్ ఎస్ నెంబర్ 040-49171718 ద్వారా కానీ ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.ఈ బుక్ లో కార్యకర్తలు తమ కు జరిగిన అన్యాయాలను, రాజకీయ దాడులను,వివరాలను, ఫోటో లు, వీడియోలు, ఆధారాలతో సహా అప్లోడ్ చేయవచ్చని తెలిపారు అందిన ప్రతి ఫిర్యాదును డిజిటల్ గా భద్రపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో సిద్ధవటం వైస్ ఎంపీపీ నారపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మరియు రైతు నియోజవర్గ అధ్యక్షులు కేవీ సుబ్బయ్య, మరియు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు సుబ్బరామి రెడ్డి, మరియు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బూత్ కన్వీనర్ల వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, మరియు మండల రైతు విభాగ అధ్యక్షులు ఏ కుల రామచంద్ర రెడ్డి,మరియు మండల యూత్ కన్వీనర్ ఆలం శ్రీ చైతన్య, వెలుగుపల్లి బూతు అధ్యక్షులు సుబ్బారెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు గోశ ఎల్లయ్య, సోషల్ మీడియా కుప్పం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రి మహోత్సవాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర డి.జి.పి.హరీష్ కుమార్ గుప్తా



విజయవాడ చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 29పల్లె వెలుగు మూలా నక్షత్రం సందరరేగా బందోబస్త్ ఏర్పాట్లను వివరించిన పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ రోజు ఎనిమిదవ రోజు ఆశ్వీజ సుద్ధ సప్తమి సోమవరం శ్రీ సరస్వతి దేవి అలంకృత అమ్మవారిని రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా దర్శనం చేసుకోవడం జరిగింది.ఈ క్రమంలో మూలా నక్షత్రం సందరరేగా ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాల ద్వారా బందోబస్త్ ఏర్పాట్లను గురించి, కొత్తగా ఏ.ఐ.ఆధారిత కెమెరాల ఏర్పాటు గురించి, రద్దీ పెరిగిన సమయంలో తీసుకునే చర్యల గురించి, హోల్డింగ్ ఏరియాల గురించి, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్ల గురించి పోలీస్ కమీషనర్ రాష్ట్ర డి.జి.పి.శ్రీ హరీష్ కుమార్ గుప్తా కి వివరించడం జరిగింది. బందోబస్త్ ఏర్పాట్లపై డి.జి.పి. సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్త్ విధులు నిర్వహించే విధంగా చేయాలని సూచనలు చేశారు. దసరా మరియు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు.

# స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు



తిరుమల చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 29 పల్లె వెలుగు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర?రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర? రథాన్ని లాగారు. స్వర?రథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.

## అహోబిలం క్షేత్రాన్ని దర్శించుకున్న మద్రాస్ హైకోర్టు జడ్జి



ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 29 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రాన్ని సోమవారం రాత్రి మద్రాసు హైకోర్టు జడ్జి జస్టిస్ ఆశ దర్శించుకుని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆమెకు వేద పండితులు పూర?కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమె దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వర్ధ స్వామి వారికి అష్టోత్తర పూజ, శ్రీ అమృతవల్లి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

# తెలంగాణాలో స్థానిక ఎన్నికల నగారా మోగింది.

**తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 29( పల్లె వెలుగు:** రాష్ట్రంలోని పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను ప్రకటించింది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాణి కుముదిని సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లోని 565 మండలాల్లో జడ్పిటిసిలు స్థానాలు 5749 ఎంపీటీసీలు స్థానాలకు ఎన్నికలు అలాగే 12,733 గ్రామ పంచాయితీ సర్పంచుల ఎన్నికలు, 1,12,288 గ్రామస్థాయి వార్డు నెంబర్లుకుఎన్నికలునిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు దాఖలు చేయవచ్చని ఎన్నికల సంఘం పేర్కొంది. మొత్తం ఐదు దఫాలుగా ఎన్నికలు జరగనున్నాయి. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో 5,749 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని ఎన్నికల సంఘం పేర్కొంది. ప్రతి ఎన్నికల దశకు పదిహేను రోజుల వ్యవధి చొప్పన ఉంటుందని ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని చెప్పారు. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆమె తెలిపారు. నవంబర్ 11వ తేదీన స్థానిక ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఎన్నికల కమిషనర్ చెప్పారు.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 23వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు తొలి విడత ఎన్నికలు అక్టోబర్ 27వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు జరగనున్నాయనిఅక్టోబర్ 17వ తేదీన సర్పంచ్ స్థానాలకు విడుదల కానున్న తొలి విడత ఎన్నికల షెడ్యూల్.అక్టోబర్ 31న సర్పంచ్ ఎన్నికలు తొలి విడత పోలింగ్ జరగనుంది.అక్టోబర్ 21వ తేదీ నుంచి సర్పంచ్ ఎన్నికలకు రెండో విడత నామినేషన్లు స్వీకరించనున్నారు.నవంబర్ 4వ తేదీన సర్పంచ్ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరగనుంది.అక్టోబర్ 25వ తేదీ నుంచి సర్పంచ్ ఎన్నికలకు మూడో విడత నామినేషన్లు



స్వీకరించనున్నారు.నవంబర్ 8వ తేదీన సర్పంచ్ ఎన్నికల మూడో విడత పోలింగ్ జరగనుంది.నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుందని ఎన్నికల కమిషనర్ తెలిపారు.

# నేటి నుంచి తనిఖీలు షురూ... అమల్లోకి ఎన్నికల కోడ్..

### మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..!




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో 29 సెప్టెంబర్ పల్లె వెలుగు:** తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మ్మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ (ఐ టి), జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**సరైన పత్రాలు ఉంటేనే అనుమతి** అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

**అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:** బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి... వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు... ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు... వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# మహిళా ఉపాధ్యాయులకు సద్దుల బతుకమ్మ రోజే ఎన్నికల శిక్షణ ఇవ్వడం ఏంటీ....???

**అధికారుల వింత ప్రవర్తనతో బతుకమ్మ ఆడలేక ఆవేదన చెందిన మహిళా ఉపాధ్యాయురాళ్లు.**
**ప్రభుత్వం బతుకమ్మ ఆడమని సెలవులిస్తే అధికారులు శిక్షణ ఇవ్వడం ఏంటి..?**
**ఇది బతుకమ్మ పండుగ సూర్తికే విరుద్ధం.**
**ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యాన్ని సైతం లెక్కచేయని అధికారులు.**
**అధికారుల తీరు మారి విచక్షణతో ఆలోచించాలి.**
**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ విమర్శ.**



**కేసముద్రం, సెప్టెంబర్ 29(పల్లె వెలుగు:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులైన మహిళా ఉపాధ్యాయురాళ్లకు సైతం సోమవారం సద్దుల బతుకమ్మ రోజే ఎన్నికల శిక్షణ ఇవ్వడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల అధ్యక్షులు గుండు సురేందర్ ఖండించారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, మహిళలందరూ ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని అన్నారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించిందని, ఈ క్రమంలోనే మహిళా ఉపాధ్యాయులు అందరూ తమకిష్టమైన చోట పండుగ సంబరాలు జరుపుకుంటున్న సందర్భలోనే అధికారులు ఉన్న ఫలంగా ఎన్నికల శిక్షణ నిర్వహించడం ఏంటని విమర్శించారు. మహిళా ఉపాధ్యాయులను బతుకమ్మ ఆడనీయకుండా వారిని మనోవేదనకు గురిచేయడం సమంజసం కాదని, ఇది బతుకమ్మ పండుగ సూర్తికే విరుద్ధమని అన్నారు.

ఈరోజు తప్ప అధికారులకు వేరే రోజు ఏది అనుకూలంగా కనిపించలేదా..? అని ప్రశ్నించారు. “దేవుడు వరమిచ్చినా పూజారి వరమియ్యనట్లు” అధికారుల ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. అధికారులు విచక్షణతో ఆలోచించి ఉంటే బాగుండేదని, కనీసం ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యాన్ని పరిగణన లోకి తీసుకున్నా ఈ శిక్షణ కార్యక్రమం తేదీ మారేదని, మహిళా ఉపాధ్యాయులు నష్టపోయే వారు కాదని, వారు మనోవేదనకు గురయ్యే వారు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు భవిష్యత్తులోనైనా ఇలాంటి తప్పిదాలు చేయకుండా ఉండాలని అర్థవంతమైన నిర?యాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.



**కేసముద్రం, సెప్టెంబర్ 29 పల్లె వెలుగు::** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యాలయంలో 2005-2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 20 సంవత్సరాల క్రితం పాఠశాలలో స్నేహితులతో గడిపిన స్మ ృతులు, ఉపాధ్యాయులచే గడిపిన అనుభవాలను మననం చేసుకుని సంత ృప్తి వ్యక్తం చేశారు. నాడు చదువు నేర్పిన ఉపాధ్యాయుల క ృషితోనే నేడు మంచి స్థానాలలో నిలదొక్కున్నామని, అందుకు ఉపాధ్యాయులకు క ృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు క ృష?మూర్తి, ఉపాధ్యాయులు కరుణాకర్, ఐలయ్య, చాందు పాషా, నాగరాజు, పవన్, విద్యార్థులు జూకంటి కుమారస్వామి, గణేష్, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, రమేష్, హరిప్రసాద్, స్వాతి, మౌనిక, భవిష్య, సింధు, రాజలత, వెంకన్న పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే సేవింగ్ ఖాతాల గురించి ప్రజలకు తెలియజేశారు: ఐ పి పి బి మేనేజర్ ప్రసన్న:



**శిరివెళ్ల :పల్లె వెలుగు:** సిరివెళ్ల స్థానిక పరిధిలోపోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే పథకాల ద్వారా గురించి ఐపిపిబి మేనేజర్ ప్రసన్న తెలిపారు. మండల పరిధిలోని కోటపాడు కామినేని పల్లె గ్రామాలలో సోమవారం పోస్ట్ ఆఫీస్ వారు క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ నందు లభించే సుకన్య సమ ృద్ధి పథకం సేవింగ్ ఖాతాలు ఆన్లైన్ సేవల గురించి ప్రజలకు వివరించారు .15 లక్షల (ప్రమాదబీమా పథకం (ప్రధానమంత్రి) జీవన్ జ్యోతి బీమా యోజన (ప్రధాన మంత్రి )సురక్ష బీమా యోజన పి పి ఎఫ్ అకౌంట్లో గురించి తెలియజేశారు. ఎన్ పి సీ ఐ లింకు లేనివారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ పొందటానికి పోస్ట్ ఆఫీస్ ఐపిపిబి అకౌంట్లు ఎలా ఉపయోగపడుతుందో తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐ పి పి బి మేనేజర్ ప్రసన్న, పోస్ట్మాస్టర్ గణేష్, భాస్కర్ రావు ,పెద్దిరాజు ,లింగమూర్తి, ఖాజా మొయిద్దీన్ ,కళ్యాణి, కల్పన ,రమణ నాగేంద్ర, మురళి ,ప్రసాద్, ప్రేమ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కరూర్ తొక్కిసలాట... పరారీలో ఉన్న టీవీకే పార్టీ నేతల కోసం పోలీసుల వేట

తమిళనాడులోని కరూర్ జిల్లాలో నటుడు విజయ్ ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర మలుపు తీసుకుంది. 41 మంది మరణానికి కారణమైన ఈ దురెటనకు సంబంధించి, విజయ్ నేత ృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి చెందిన ముగ్గురు సీనియర్ నేతలను అరెస్ట్ చేసేందుకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. వారు ప్రస్తుతం పరారీలో ఉండటంతో, వారిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బ ృందాలను రంగంలోకి దించారు. వివరాల్లోకి వెళితే, సెప్టెంబర్ 27న వేలాయుధంపాళయంలో జరిగిన ఈ సభకు ముందు భద్రతాపరమైన ఏర్పాట్లపై తాము పలుమార్లు హెచ్చరించినా నిర్వాహకులు పెడచెవిన పెట్టారని పోలీసు వర్గాలు తెలిపాయి. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్, సంయుక్త ప్రధాన కార్యదర్శి సి.టి.ఆర్. నిర్మల్‌కుమార్, జిల్లా కార్యదర్శి మదియళగన్‌లకు రద్దీ నిర్వహణ గురించి ముందుగానే సూచనలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. సభా ప్రాంగణానికి సమీపంలో వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడం, ఒకేచోట కార్యకర్తలు, ప్రజలు భారీగా గుమిగూడటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని హెచ్చరించినప్పటికీ, వారు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ నిర్లక్ష్యమే పెను విషాదానికి దారితీసిందని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు, విచారణకు హాజరు కావాలంటూ ముగ్గురు నేతలకు సమన్లు జారీ చేశారు. అయితే, వారు స్పందించకపోగా, ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో వారిని అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో నిర్లక్ష్యం కారణంగా మరణాలు సంభవించడం వంటి పలు కీలక సెక్షన్లను చేర్చినట్లు అధికార వర్గాలు స్పష్టం చేశాయి. ఈ దురెటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఇప్పటికే మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి అరుణా జగదీశన్‌తో న్యాయ విచారణకు ఆదేశించారు. మరోవైపు, ఈ ఘటనను ఒక ‘రాజకీయ కుట్ర’గా అభివరి?ంచిన విజయ్, దీనిపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలైన ఏఐఏడీఎంకే, బీజేపీలు సైతం డీఎంకే ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని విమర్శిస్తున్నాయి.

# దసరా మహోత్సవాలు



**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 29 పల్లె వెలుగు:** దసరా మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన ఈ రోజు (29.09.2025) ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష‘నాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్టానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి.అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి.అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి.ఈ రోజు రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరుగనున్నాయి.

**కుమారీ పూజ**దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు.పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

**మహాగౌరి అలంకారం** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా ఈ రోజు శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గ స్వరూపాలలో ఎనిమిదవ రూపం ఈ మహాగౌరి.

**దసరా మహోత్సవాలలో ఎనిమిదవ రోజున ఈ స్వరూపాన్ని పూజిస్తారు.**నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది. ఈ దేవి తెల్లని వస్త్రాలను ధరించి, చతురుజాలను కలిగి ఉంటుంది. కుడివైపు పైభుజంలో త్రిశూలాన్ని, క్రింది భుజంలో అభయ హస్తాన్ని, ఎడమవైపు పై భుజంలో వరముద్రను, క్రింది భుజంలో డమరుకాన్ని కలిగి ఉంటుంది. మహాగౌరి తన పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేయసాగింది.ఈ తపస్సు కారణంగా ఈమె శరీరమంతా నల్లబడింది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు ఈమె శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు. అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర?ంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలువబడింది. దసరా మహోత్సవాల ఎనిమిదవ రోజున ఈ దేవిని పూజిస్తారు.ఈ దేవిని పూజించడం వలన సకల పాపాలు నశిస్తాయని, కష్టాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.

**నందివాహన సేవ** ఈ ఉత్సవాలలో శ్రీ స్వామి అమ్మవారుల కు నిర్వహిస్తున్న వాహన సేవ లో భాగంగా నంది వాహన సేవ జరిపించబడుతుంది ఈ వాహన సేవలో శ్రీ స్వామి అమ్మవారుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి నంది వాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయించబడతాయి



# తాడిపత్రి పట్టణంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి



**అనంతపురం(తాడిపత్రి ) చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 29 పల్లె వెలుగు:** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సోమవారం నాడు పర్యటించారు. పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద లోక్ కళ్యాణ్ మేళా, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. పీఎం స్వానిది కింద మంజూరైన పట్టణంలోని నిరుపేదలకు ఏడు శాతం వడ్డీతో రుణాల పత్రాలను పట్టణంలోని నిరుపేదలకు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# ఈ నెల సామాజిక పెన్షన్లు సచివాలయంలోనే పంపిణీ..!

### రాష్ట్ర సచివాలయ జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల పిలుపు ..!



**ఆదోని ప్రతినిధి, సెప్టెంబర్ 29పల్లె వెలుగు:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను వారి ప్రమోషన్లు, జీతాలు పెంపుదలను పట్టించుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన ఆదోని సచివాలయ ఉద్యోగులు . ఈ మేరకు వారు మాట్లాడుతూ ఉద్యోగుల రాష్ట్ర %జీూాజ% నిర?యం ప్రకారం ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒకటో తారీకున పెన్షన్లు సచివాలయంలో ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కార్యాలయ సమయాలలో పంపిణీ చేస్తున్నామన్నారు. మానవతా ద ృక్పథంతో, మంచానికే పరిమితమైన వారు, శారీరకంగా కార్యాలయానికి రాలేని వారు, వ ృద్ధులు వంటి వారికి పెన్షన్లు ప్రత్యక్షంగా వారి గ ృహాలలో పంపిణీ చేయబడతాయన్నారు. ఇందుమూలంగా ఆదోని ప్రజలకు ముందుగానే సమాచారం అందిస్తున్నామన్నారు. ప్రజలు మా ఉద్యగ సమస్యలను పరిగణలోకి తీసుకుని పెన్షన్ లబ్ధిదారులు సహకరించాలని కోరారు .ఈ సమావేశంలో ఆదోని సచివాలయ జేఏసీ ఉద్యోగులు పాల్గొన్నారు

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com